నవతెలంగాణ 1
సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట
ఆదివారం 02 ఏప్రిల్ 2023

విద్యార్థి దశలోనే సేవ చేయడం అలవర్చుకోవాలి



నవతెలంగాణ-ఝరాసంగం

విద్యార్థి దశలో నుంచే సామాజిక సేవ చేయడం అనేది ప్రతీఒక్కరు అలవర్చుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హరికుమార్ అన్నారు. ఆచార్య డిగ్రీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఝరాసంఘం, ఎన్ఎస్ఎస్ యూనిట్ 4 మేదపల్లి ప్రత్యేక శిబిరాల్లో భాగంగా శనివారం కళాశాలను ఆయన సందర్శిం చారు. ఈ శిబిరంలో భాగంగా గ్రామాల్లో ర్యాలీలను నిర్వహిస్తూ గ్రామంలో సామాజిక వ్యవస్థలో వస్తున్న మార్పులపై , మూఢనమ్మకాలపై, విద్యా ఆవశ్య కతపై సాంకేతిక విజ్ఞానంపై, బాల్యవివాహాలపై విద్యా ఉపాధి అవకాశాలపై ఆరోగ్యం పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామంలోని వివి ధ ప్రాంతాల్లో పేరుకపోయినా చెత్తను తీసివేసి శ్రమదానం చేస్తూ గ్రామ ప్రజలకు చైతన్యాన్ని కలిగించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ 2 ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం వెంకట్రాంరెడ్డి యూనిట్ 4 ప్రోగ్రాం ఆఫీసర్ శ్వేత కళాశాల డైరెక్టర్ జి శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు నర్సింలు, లావణ్య ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

మోసపూరిత మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

స్మార్ట్ మొబైల్ ఫోన్లకు అపరిచిత నెంబర్ల నుంచి వచ్చే మోసపూరితమైన మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని హుస్నాబాద్ ఎస్ఐ మహేష్ అన్నారు. శనివారం హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌లో సైబర్ నేరాలు నియంత్రణపై అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్ల ఓటిపిలను మొబైల్ ఫోన్‌లకు పంపించి, ఆ ఓటీపీ ద్వారా మన బ్యాంక్ అకౌంట్ లోని డబ్బులు కాజేస్తారన్నారు. సైబర్ నేరాలు అధికమయ్యాయని, స్మార్ట్ మొబైల్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంక్ అకౌంట్ నుండి డబ్బులు కోల్పోతే వెంటనే 1930 నెంబర్ కు కాల్ చేసి వివరాలు తెలిపితే కోల్పోయిన డబ్బును రికవరీ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మనెమ్మ, హెడ్ కానిస్టేబుల్ మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

మునిగడపలో చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-జగదేవపూర్

మండల పరిధిలోని మునిగడప గ్రామంలో స్థానిక ఎంపీటీసీ కిరణ్ గౌడ్ తన సొంత ఖర్చులతో చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయగా.. రాష్ట్ర ఫారెస్టు కార్పొరేషన్ ఛైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ప్రజల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాన్ని ప్రారంభించినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎంఈఓ



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు, దూల్మిట్ట మండల కేంద్రాల్లోని ఎస్ఎస్‌సి పరీక్షా కేంద్రాలను ఎంఈఓ మొగుళ్ల నరసింహారెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 3 తేదీ నుండి ఎస్ఎస్‌సి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో పరీక్ష కేంద్రాలను పరిశీలించినట్టు తెలిపారు. మద్దూరు మండల కేంద్రంలో 221 మంది విద్యార్థులు దూల్మిట్ట మండల కేంద్రంలో 85 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్టు తెలిపారు. ఉదయం 9 గంటలలోపు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని.. 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు పరీక్షలు ఉంటాయన్నారు.

ఖేడ్ రాజీవ్ చౌక్‌లో చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

నారాయణఖేడ్ రాజీవ్ చౌక్‌లో అమృత హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం ఎస్సై వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండా కాలంలో ప్రయాణికులకు ప్రజలకు దాహం తీర్చడానికి అమృత హాస్పిటల్ ఆర్థిక సహకారంతో చలివేంద్రాన్ని ప్రారంభించామన్నారు. డిపో మేనేజర్ మల్లేషయ్య, అమృత హాస్పిటల్ మేనేజర్ దశరథ్, అమృత హాస్పిటల్ మార్కెటింగ్ అనిల్, ఆర్టీసీ పీఆర్ఓ పాండు, నెహ్రూ, ప్రేమ్‌సింగ్, శంకర్, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని వావిలాల గ్రామంలో 10వ తరగతి విద్యార్థులకు స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో శనివారం జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ హాల్ టికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ.. పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థుల తల్లిద ండ్రుల కృషి ప్రశంస నీయంగా ఉందంటూ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, స్థానికులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం



నవతెలంగాణ-తొగుట

రైతు సంక్షేమ ధ్యేయంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో ఎంపీ కొత్త ప్రభా కర్ రెడ్డి సహకారంతో మంజూరైన స్ప్రింక్లర్ సెట్లను గ్రామ సర్పంచ్ పాత్కుల లీలాదేవితో కలిసి రైతులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుబ్బాక నియోజకవర్గంలో కూరగాయలు, పండ్ల తోటలు, ఆరుతడి పంటలు పెద్ద ఎత్తున సాగు చేస్తున్నారన్నారు. రైతులకు సరిపడా డ్రిప్పు, స్ప్రింక్లర్ మంజూరు చేయాలని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అధికారులను ఆదేశించడంతో నేడు రైతులకు సామగ్రి అందజేశామన్నారు. నియోజకవర్గంలో రైతుల కోసం ఎంపీ ఆదేశాల మేరకు 500 స్ప్రిన్ క్లర్ సెట్లు మంజూరయ్యాయన్నారు. ఈ సదావకాశాన్ని రైతులు సద్విని చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షులు బండారు స్వామి గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇదిగళ్ళ పర్శరాములు,హార్టీ కల్చర్ అధికారి బాలాజీ, వార్డు సభ్యులు పిట్ల వెంకటేష్,నాయకులు జీడిపల్లి గోవర్ధన్ రెడ్డి,పాత్కుల బాలేష్, సింగోజి కృష్ణ, అజాం, నెరేళ్ల నర్సింలు, కతుల నర్సింలు, రేపాక కుమార్, టంకరి నర్సింలు తదితరులు ఉన్నారు.

పరీక్షా కేంద్రాలను సందర్శించిన ఎంఈఓ



నవతెలంగాణ-కొండాపూర్

మండలంలోని ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాలను మండల విద్యాధికారి భీమ్‌సింగ్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా 650 మంది పదో తరగతి విద్యార్థులు పరీక్ష రాయబోతున్నారన్నారు. ఈ మేరకు మూడు పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు ఏర్పాట్లు చేశామన్నారు.

కిసాన్ సంఘర్ష ర్యాలీకి బయలుదేరిన నాయకులు



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

కేంద్ర బీజేపీ ప్రభుత్వం మతోన్మాద, కార్పొరేట్, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ తలపెట్టిన ఏప్రిల్ 5 చలో ఢిల్లీ సంఘర్ష్ ర్యాలీకి కొండపాక మండలం నుంచి నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య మాట్లాడుతూ.. సంక్షేమం ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం కార్మికులు, కర్షకులు ప్రజలు పోరాటాల్లోకి రావాలన్నారు. ఒకే భాష పేరుతో హిందీ సంస్కృతని రుద్దుతున్నారని, విద్యలో జ్యోతి ష్యాన్ని సంస్కృతాన్ని పాఠ్యాంశాలుగా మార్చాలని ఒకే మతము అంటూ హిందూ ఇతర మతాలపై దాడులు సాగిస్తుందన్నారు. దళిత, గిరిజన, మహిళ, మైనారిటీ బీసీలపై నిరంతరం దాడులు జరుగుతున్నాయన్నారు. బీజేపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు పోరాటంలో ప్రజలంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు. చలో ఢిల్లీకి బయలుదేరిన వారిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తటోజు రవీంద్ర చారి, సీఐటీయూ నాయకురాలు అమ్ముల బాలలక్ష్మి, తటోజు శోభ, కోటేశ్వరి తదితరులు ఉన్నారు.

వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రానికి జాతీయస్థాయి 'భోగ్' ఫుడ్ సేఫ్టీ గుర్తింపు



నవతెలంగాణ-మర్కుక్

వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రం వద్ద చేపట్టిన వివిధ ప్రగతి కార్యక్రమాలను కంచి పీఠాధిపతి శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామికి ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయావరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి వివరించారు. శనివారం ఆలయం వద్ద నిర్మించిన శంకరమఠం ప్రగతి పనులు ల్యాప్టాప్ ద్వారా స్వామివారు తిలకించారు. జాతీయస్థాయి 'భోగ్'ఫుడ్ సేఫ్టీ గుర్తింపు ధ్రువీకరణ పత్రం, వర్గల్ గిరి శ్రీ విద్యాధరి, శ్రీ సరస్వతీ శతకం తదితర వాటిని కంచి పీఠాధిపతికి సిద్ధాంతి చంద్రశేఖర శర్మ అందజేశారు. ఆలయ పురోగతి పనులు, చేపడుతున్న వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, శారదా వైదిక స్మార్త వేద పాఠశాల నిర్వహణ, భోగ్ గుర్తింపు, శంకరమఠం నిర్మాణం తదితర వాటిని తెలుసుకున్న కంచి పీఠాధిపతి మంత్రముగ్ధులయ్యారు.

ఈ సారైనా..

గొర్రెలిచ్చేరా..!



- ఉమ్మడి జిల్లాలో రాని పెంపకందార్ల ఎదురుచూపు
- ప్రభుత్వ ప్రకటనలో కదలిక..ఏర్పాట్లలో అధికారులు
- పెరిగిన గొర్రెల ధరలు...పెరగని యూనిట్ విలువ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి


మెదక్ జిల్లాలో గొర్రెల పెంపకందార్ల సంఘాల్లో 20182 మంది సభ్యులుగా ఉన్నారు. వీరందరికీ సబ్సిడీ గొర్రెల్ని పంపిణీ చేయాలని 2017-18లో ఎంపిక చేశారు. దశల వారిగా గొర్రెల్ని పంపిణీ చేస్తూ వచ్చారు. తొలుత 12998 మంది పెంపకందార్లకు రూ.127.03 కోట్ల వ్యయంతో సబ్సిడీ గొర్రెల్ని పంపిణీ చేశారు. ఇంకా 7184 మంది పెంపకందార్లకు గొర్రెల్ని ఇవ్వాల్సి ఉంది. సంగారెడ్డి జిల్లాలో గొల్లకుర్మ యాదవుల కుటుంబాలు 1120 ఉండగా జనాభా 48814 మంది ఉన్నారు. జిల్లాలో ఉన్న 503 గొర్రెల పెంపకందారుల సహకార సంఘాల్లో 30896 మంది సభ్యులుగా ఉన్నారు. వీరందరికీ గొర్రెల్ని పంపిణీ చేయాల నేది ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకాన్ని ప్రారంభించి ఐదేళ్లు కావస్తుంది. మొదట్లో గ్రామ సభలు నిర్వహించి సంఘా ల్లోని సభ్యుల్ని లబ్ధిదారులుగా గుర్తించారు. మొదటి దశలో 19178 మంది సభ్యులకు మాత్రమే గొర్రెల్ని పంపిణీ చేశారు. మిగతా 11718 మంది పెంపకందార్లకు గొర్రెల్ని పంపిణీ చేయాల్సి ఉంది. సిద్దిపేట జిల్లాలోనూ 30 వేలమంది పెంపకందార్లున్నారు. వీరిలో సగం మందికి మొదటి దశలో పంపిణీ చేశారు. మిగతా వాళ్లకు పంపిణీ చేయాల్సి ఉంది.

> సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకం కింద పెంపకందార్లకు మలి దశలో జీవాల్ని పంపిణీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆ మేరకు జీవాల పంపిణీకి సంబంధించిన ప్రక్రియను అధికారులు మొదలు పెట్టాలని సంబంధిత మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారుల్ని ఆదేశించారు. దీంతో ఉమ్మడి మెదక్ జిల్లాలో గొర్రెల పెంపకందార్లకు జీవాల్ని పంపిణీ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గొల్ల, కుర్మ గొర్రెల పెంపకందార్ల సహకార సంఘాల్లోని సభ్యులకు ప్రభుత్వం సబ్సిడీ గొర్రెల్ని పంపిణీ చేసి శాశ్వత ఉపాధిని కల్పిస్తుంది. ఇప్పటికే సగం మంది పెంపకందార్లకు గొర్రెలిచ్చారు. మిగిలిన వారికి కూడా ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

పెరిగిన జీవాల ధరలు

సబ్సిడీ గొర్రెల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వం ఇస్తున్న యూనిట్ ధర పెరినప్పుడు వెంటనే జీవాల్ని కొనుగోలు చేసి పంపిణీ చేయలేదు. చాలా సమయం పట్టేసరికి ప్రస్తుతం మార్కెట్‌లో గొర్రెల ధరలు బాగా పెరిగాయి. ప్రభుత్వం ఒక్కొ ల బ్ధిదారుడికి 75 శాతం సబ్సిడీతో 20 గొర్రెలు, ఒక పొటేల్‌ను కొనుగోలు చేసి ఇస్తుంది. పథకం ప్రారంభంలో యూనిట్ ధర రూ.1.25 లక్షలు ఉండేది. ఆ తర్వాత యూనిట్ విలువను రూ.1.75 లక్షలకు పెంచారు. లబ్ధిదారుడి వాటా కింద రూ.43750 డీడీ రూపంలో చెల్లించాలి. మిగతా రూ.131250 సబ్సిడీగా ప్రభుత్వం చెల్లిస్తుంది. ప్రస్తుతం గొర్రెల్ని అనంతపురం, ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్‌లో మాంసం ధరలు పెరిగాయి. దీంతో గొర్రెలు, మేకల ధరలు కూడా పెరుగు తున్నాయి. ప్రస్తుతం పెళ్లిల్లు, పంక్షన్ల సీజన్ కావడంతో గొర్రెల ధరలు ఇంకా పెరుగుతాయంటున్నారు. మూడు నెలల గొర్రెపిల్ల ధర రూ.5 వేలకు పైనే ఉంది. పెద్ద గొర్రె అయితే పది వేల వరకు ధర ఉంది. యూనిట్ విలువను పెంచాలని పెంపకందార్లు కోరుతున్నారు.

పెంపకందార్లందరికీ గొర్రెల పంపిణీ



ప్రభుత్వం గొల్లకుర్మ యాదవులందరికీ సబ్సిడీ గొర్రెల్ని పంపిణీ చేయాలనే లక్ష్యంతో ఉంది. ఇప్పటికే సగం మందికి గొర్రెల్ని పంపిణీ చేశాం. మిగిలిపోయిన వారందరికీ త్వరలోనే గొర్రెల్ని పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశిం చింది. ఆయా జిల్లాలో మిగిలిపోయిన వాళ్లకు త్వరలోనే గొర్రెల పంపిణీ జరుగుతుంది. ఇప్పటికే చాలా మంది వాటా ధనాన్ని డీడీ రూపంలో చెల్లించారు. మిగతా వాళ్లు కూడా చెల్లించాలి. అధికారులు మూడు జిల్లాల్లోనూ గొర్రెల పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నారు.

శ్రీహరి, ఉమ్మడి మెదక్ జిల్లా గొర్రెలపెంపకందార్ల సహకార సంఘం చైర్మెన్

ఆర్టీసీ ప్రయాణం సురక్షితం, సౌకర్యవంతం



- మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్‌టౌన్

ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం మరియు సౌకర్యవంతం అని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. శనివారం మెదక్ ఆర్టీసీ డిపో ఆవరణలో మూడు డీలక్స్ బస్సులను జెండా ఊపి ఆమె ప్రారంభించారు. నూతన బస్‌లో టికెట్ తీసుకుని ప్రయాణికులు, ప్రజా ప్రతినిధులతో కలిసి డిపో నుంచి కలెక్టరేట్ వరకు ప్రయాణించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మెదక్ నుండి సికింద్రాబాద్‌కు ప్రస్తుతం 3 బస్సులను.. గతంలో 2 బస్సులను ప్రారంభించడం జరిగిందన్నారు. పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు హాల్ టికెట్ చూయించి ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు అన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరి గుట్టకు మెదక్ నుంచి బస్సు కావాలని డిమాండ్ ఉండటంతో.. ఏర్పాటు చేయడం చేశామన్నారు. అలాగే మెదక్ నుండి ఒక ఏసీ మినీ బస్సు కావాలని పట్టణ ప్రజలు కోరారని.. దానిని మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని బలోపేతం చేయడం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవ చూపిస్తున్నారన్నారు. మెదక్‌కు 5 బస్సులు, నర్సాపూర్ డిపో మంజూరు చేసి 15 బస్సులు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆర్టీసీని బలోపేతం చేసేందుకు సిబ్బంది, ఆర్ఎం, డిఎం ప్రత్యేక కృషి దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, ఆర్టీసీ ఆర్ఎం సుదర్శన్, ఆర్టీసీ డిఎం రవిచంద్ర, మెదక్ పట్టణ పార్టీ అధ్యక్షులు గంగాధర్, కౌన్సిలర్లు సమియోద్దీన్, భీమరి కిషోర్, ఆర్కే శ్రీనివాస్, లక్ష్మీనారాయణ గౌడ్, కోఆప్షన్ నెంబర్ సయ్యద్ ఉమర్, నాయకులు తదితరులు ఉన్నారు.

ఆరోగ్య ఉపకేంద్రాలను త్వరితగతిన పూర్తి చేయాలి



నవతెలంగాణ-మెదక్‌రూరల్

వివిధ దశలలో ఉన్న ఆరోగ్య ఉపకేంద్రాలను జూన్ మాసం నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్‌లో నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల పురోగతిని ఇంజనీరింగ్ అధికారులు, వైద్యాధికారులతో సమీక్షిం చారు. జిల్లాలో రెండు ఇంజనీరింగ్ విభాగాల ద్వారా 107 ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణాలు చేపట్టగా నిర్మాణాలు పూర్తైన 12 ఉప కేంద్రాల ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని అన్నారు. పురోగతిలో ఉన్న కేంద్రాలు వేగవంతంగా పూర్తయ్యేలా కాంట్రాక్టర్లను పరుగులు పెట్టించాలని, నిధుల కొరత లేదని వారికి భరోసా ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఇంతవరకు టెండరు కానీ వాటికి మరోమారు టెండర్లు పిలిచి, అగ్రిమెంట్ పూర్తి చేసి వెంటనే పనులు చేపట్టాలన్నారు. స్థల సమస్య ఉన్న ప్రాంతాల్లో తహశీల్దార్ లేదా ఆర్డీఓ సహకారంతో భూమిని గుర్తించి పనులు చేపట్టాలన్నారు. అల్లాదుర్గ్, వెల్దుర్తి, రాయాపంపేట పిహెచ్‌సిల మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, కౌడిపల్లి, మనోహరాబాద్‌లో నిర్మాణ పనులను పరుగులు పెట్టించాలన్నారు. ఈ సమా వేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చందు నాయ క్, వైద్య ఆరోగ్య శాఖ ఈఈ రవీందర్ రెడ్డి, అల్లాదుర్గ్ పంచా యతీ రాజ్ డిప్యూటీ ఈఈ, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులు విజయ నిర్మల, అరుణశ్రీ, అనిల, ఆర్ఎంఓ. కిరణ్ రెడ్డి, డాక్టర్ నవీన్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ మాధురిపాల్గొన్నారు.

పర్మిట్ రూంలో అనుమానాస్పదంగా వ్యక్తి మృతి




నవతెలంగాణ-మెదక్‌డెస్క్

వైన్స్‌కు సంబంధించిన పర్మిట్ రూంలో మద్యం సేవించిన వ్యక్తి అనుమానాస్పదంగా అక్కడే మృతి చెందాడు. వట్‌పల్లి మండలంలోని మర్వెల్లిలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మృతుడి కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మర్వెల్లి గ్రామానికి చెందిన సుకూరి శివ శంకర్(45) శుక్రవారం రోజున వ్యవసాయ పనులు ముగించుకుని సాయంత్రం వేళ మద్యం సేవించడానికి వెళ్లాడు. అయితే రాత్రి 10 దాటినా తిరిగి ఇంటికి రాలేదు. దీంతో అతని భార్య మల్లేశ్వరీ తన కుటుంబ సభ్యులతో కలిసి చుట్టుపక్కల వెతికినప్పటికీ ఆచూకీ లభించ లేదు. అయితే గ్రామ సమీపంలోని లక్ష్మి నరసింహ వైన్స్ పర్మిట్ రూంలో శివ శంకర్ విగత జీవిగా పడి ఉండడాన్ని శనివారం ఉదయం పలువురు వారికి తెలియజేశారు. దీంతో మృతుని కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరు కుని పోలీసులకు సమాచారం అందించారు. వట్‌పల్లి ఎస్సై తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కాగా కల్తీ మద్యం సేవించడం వల్లనే తన భర్త మృతి చెందాడని మృతని భార్య ఆరోపించింది. ఈ మేరకు వైన్స్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవా లని.. మృతిపై న్యాయ విచారణ జరిపించాలని మృతుని కుటుంబీ కులు, బంధువులు వైన్స్ ముందు వట్‌పల్లి-జోగుపేట వెళ్లే రోడుపై బైఠాయించి ఆందో ళన చేపట్టారు. నష్ట పరిహారం చెల్లించే వరకు రోడ్డు మీద నుండి కదిలేది లేదని స్పష్టం చేశారు. ఎట్టకేలకు పోలీ సులు మృతుని బంధువులకు నచ్చజెప్పి ఆందోళన విరమిం పచేశారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి జోగిపేట ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తరలించారు.

ఛలో ఢిల్లీని జయప్రదం చేయాలి



నవతెలంగాణ-కొండాపూర్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ.. ఏప్రిల్ 5న ఢిల్లీలో తలపెట్టిన మజ్దూర్, కిసాన్ సంఘర్ష్ ర్యాలీని జయప్రదం చేయాలని శనివారం కొండాపూర్ మండలంలోని సి కోనాంపూర్, గొల్లపల్లి గ్రామంలో కార్మికుల సమావేశం నిర్వహించి.. గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం కొండాపూర్ క్లస్టర్ పరిధిలో బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే మల్లికార్జున్ మాట్లాడుతూ.. ఈ నిరసనలో ర్యాలీలో కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొని తమ గళాలతో మోడీ సర్కారుపై ఎకుక్కపెట్టాలని కోరారు. మోడీ సర్కారు కార్పొరేట్ అనుకూల విధానాలు దేశ భవిష్యత్‌కే నష్టదా యకమని హెచ్చరించారు. కులం, మతం పేరుతో ఉన్మాద చర్యలను ప్రోత్సహిస్తూ బీజేపీ రాజకీయ లబ్ది పొందుతున్నదనీ, వాటికి ప్రయోగశాలలుగా కర్నాటక, తెలంగాణను మార్చాలని చూస్తున్నదని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల ను చైతన్యపర్చాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీల పట్ల మోడీ సర్కారు అనుసరిస్తున్న విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర బడ్జెట్‌లో ఆహారభద్రతకు 90 వేల కోట్ల రూపాయల కోత పెట్టిన తీరును వివరించారు. స్వాతంత్ర్యానికి పూర్వం దేశ సంపదను ఈస్టిండియా కంపెనీ దోచుకెళ్తే...ఇప్పుడు నార్తిండియా కంపెనీలు దేశ సంపదను కొల్లగొడుతున్నాయని విమర్శించారు. అదానీ కార్పొరేట్ కంపెనీల డొల్లతనంపై సెబీ, ఆర్‌బీఐ సంస్థలు ఎందుకు విచారణ చేపట్టడం లేదని ప్రశ్నించారు. దేశ ఆర్థిక స్వాతంత్ర్యాన్ని, రాజ్యాంగాన్ని, లౌకికత్వాన్ని కాపాడుకోవా ల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడిపైనా ఉందని చెప్పారు. పనిప్రదేశాల్లో యూనియన్లు పెట్టుకునే హక్కు కూడా లేకుండా చేసే పనిలో మోడీ సర్కారు ఉందని విమర్శించారు. అప్రెంటిస్, ట్రైంబాండ్ పేరుతో పర్మినెంట్ ఉద్యోగాలు లేకుండా కార్పొరేట్లకు లబ్ది చేకూర్చే పనిలో బీజేపీ ఉందన్నారు. నిత్యావసరాలు, ఇతర ధరల పెరుగుదలతో కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలనే డిమాండ్ వస్తుంటే.. మోడీ సర్కారు మాత్రం రోజుకు రూ.178 వేతనం అయితే చాలు అని చెప్పటం దుర్మార్గమని విమర్శించారు. ఉపాధి హామీ చట్టాన్ని బలహీనం చేసే కుట్ర జరుగుతున్నదన్నారు. పెట్టుబడికి వ్యతిరేకంగా పోరాటాలు చేయకుండా కులం, మతం పేరుతో ప్రజలను చీల్చే దుర్మార్గపు కుట్రకు ఆర్ఎస్ఎస్ పూనుకున్నదనీ, దీన్ని పసిగట్టి ప్రజలు ఐక్యమై తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ కొండాపూర్ మండల కన్వీనర్ బాబురావు, నాయకులు సంజీవులు, భ్రమరాంబ, స్వాతి, మహేందర్, బాలయ్య, సుధాకర్, ఎల్లేష్, మోహన్, అశోక్, వెంకయ్య, ప్రభు పాల్గొన్నారు.

టోల్ ప్లాజాలను ఎత్తేయాలి



- సీపీఐ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు ప్రకాష్ రావు

నవతెలంగాణ-సదాశివపేట

టోల్ గేట్ ఛార్జీలను పెంచి సామాన్య ప్రజలను దోచుకోవడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని.. ప్రజలపై భారంగా మారుతున్న టోల్ ప్లాజాలను వెంటనే ఎత్తివేయాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ప్రకాష్ రావు డిమాండ్ చేశారు. సదాశివపేటలోని సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలోద్దీన్ అధ్యక్షతన శనివారం జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రకాష్ రావు మాట్లాడుతూ.. దేశంలో ఇప్పటికే వంట గ్యాస్, నిత్యవసర వస్తువులు, పెట్రోల్ డీజిల్ ధరలను విపరీతంగా పెంచి దేశ ప్రజలను బీజేపీ ఆగం చేస్తున్నదన్నారు. టోల్ ఛార్జీల పెంపు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సు చార్జీలను పెంచడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఏప్రిల్ 14వ తేదీ నుంచి ఇంటింటికి సీపీఐతో ప్రజల్లోకి వెళ్లి మోడీ సర్కార్ వైఫల్యాలను ఎండగట్టేందుకు పార్టీ సిద్ధమైంద న్నారు. టోల్‌గేట్లను రాష్ట్ర వ్యాప్తంగా ఎత్తివేయాలని.. లేనియెడల వచ్చే ఎన్నికల్లో మోడీని ప్రజలు తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు తాజుద్దీన్, రెహమాన్, షఫీ, సునీత రుబీనా బేగం, అశోక్, లక్ష్మీ, శంకరప్ప, మహబూబ్ ఖాన్, వినోద తదితరులున్నారు.

ఐకేపీ వీవోఏల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-తూప్రాన్‌రూరల్ మనోహరాబాద్

ఐకేపీ వీవోఏలసమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ మెదక్ జిల్లా అధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మనోహరాబాద్ మండలంలోని అన్ని గ్రామాల ఐకెపి వీవోఏలతో సీఐటీయూ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ.. ఐకెపి వివోఏల సమస్యలు పరిష్కరించాలని రేపటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్టనన్నట్టు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఐకెపి వీవోఏల సమస్యలు పరిష్కరించాలన్నారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా సుమారు 700 మంది ఐకెపి వీవోఏలు పనిచేస్తున్నా రని.. 19 ఏండ్ల నుంచి గ్రామాల్లో మహిళల అభ్యున్నతికి మహిళా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తూ మహిళల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. మహిళా సంఘం పనులు కాకుండా ప్రభుత్వం చేపడుతున్న అన్ని రకాల సంక్షేమ పథకాలను విజయ వంతంగా నిర్వహిస్తున్నారన్నారు. కాగా తెలంగాణ రాష్ట్రం వచ్చి 8 ఏండ్లు దాటినా వీవోఏలా బతుకులు ఏమీ మారలేదన్నారు. వీవోఏ లకు సెర్ప్ నుంచి కేవలం రూ.3,900ల గౌరవ వేతనం మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. ఈ మధ్యకాలంలో ప్రభుత్వం సెర్ప్ సిబ్బందికి వేతనాలు పెంచడం చాలా సంతోషం అన్ని అలాగే ఐకెపి వివోఏ కనీస వేతనం అమలు చేయాలని కోరారు. అలాగే వివో ఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, రూ 10 లక్షల సాధారణ భీమా ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు. సెర్ప్ నుండి ఐడి కార్డ్ ఇవ్వాలని, గ్రామ సంఘాల గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతి నెల వేతనాలు వీవోఏల వ్యక్తిగత ఖాతాలకు మళ్ళించాలని, వివోఏలతో ఆన్లైన్ పనులు చేయించకూడదని, వారిపై మహిళా సంఘాల ఒత్తిడి ఎక్కువగా ఉన్నందున ఎస్‌హెచ్‌జిలకు విఎల్ ఆర్ అభయ హస్తం డబ్బులు చెల్లించాలన్నారు. ఎస్‌హెచ్‌జి, విఏ లైవ్ మీటింగ్స్ రద్దు చేయాలని, అర్హులైన వీవోఏలకు సీసీలుగా ప్రమోషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. మంజుల, సునీతా, దేవి, అమృత, నవనిత, అశ్విని సునంద ,కల్పన తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



నవతెలంగాణ-రామచంద్రాపురం


బస్సును ఓవర్ టేక్ చేయబోయి ప్రమాదవశాత్తు అదుపు తప్పి కిందపడి బైక్ పై వెళ్తున్న ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన రామచంద్రాపురంలోని రామచంద్రారెడ్డినగర్ వద్ద జాతీయ రహదారిపై శనివారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భానూర్ బీడియల్‌లో నివాసం ఉండే సాయి రామ్(20) బీటెక్ రెండో సంవత్సరం చదువు తున్నాడు. శనివారం సాయంత్రం సుమారు 3:15 గంటల సమ యంలో సాయిరామ్ లింగంపల్లి వైపు నుండి పటాన్చెరు వైపు బైక్‌పై వస్తున్నాడు. మార్గమధ్యంలో రామచంద్రారెడ్డి నగర్ కాలనీ కమాన్ వద్దకు చేరుకోగానే బస్సును ఓవర్టేక్ చేయబోతుండగా.. అకస్మాత్తుగా రోడ్డు దాటుతున్న వ్యక్తులు తన బైక్‌కు దగ్గరగా రావడంతో వారిని తప్పించబోయి బస్సు కింద పడ్డాడు. అతనికి హెల్మెట్ ఉన్నప్పటికీ తీవ్రమైన గాయలయ్యాయి. వెంటనే స్థానికులు దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరలించారు. అప్పటికే సాయిరాం మృతి చెంది నట్టు వైద్యులు నిర్ధారించారు. బంధువులకు సమాచారం అందించడంతో ఆసుపత్రికి చేరుకున్నారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ వెంకట్ కేసు నమో దు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నిల్వ ఉన్న మిఠాయిలు విక్రయించొద్దు..



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని మిఠాయి దుకాణాలపై శనివారం ఎస్ఐ ప్రవీణ్ రాజ్ కొరడా ఝులిపించారు. మిఠాయి దుకా ణాల యాజమానులు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా రోజుల తరబడి నిల్వ ఉన్న తినుబండా రాలను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు చేపడుతామని ఎస్ఐ హెచ్చరించారు.



నాలుగేండ్ల చిన్నారిపై వృద్ధుడి లైంగికదాడి యత్నం

- దేహశుద్ధి చేసిన కుటుంబ సభ్యులు



నవతెలంగాణ-జోగిపేట

సంగారెడ్డి జిల్లా ఆందోల్ గ్రామంలో ఓ నాలుగేండ్ల చిన్నారిపై 60 ఏండ్ల వయస్సున్న వృద్ధుడు లైంగికదాడి యత్నం చేశాడు. చిన్నారి కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల ప్రత్యక్ష సాక్షుల తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఓ నాలుగేండ్ల చిన్నారి దగ్గర్లోని కిరాణా షాపులో చాక్లెట్ కొనుక్కోవడానికి ఇంటి నుంచి బయలుదేరింది. ఆ సమయంలో చుట్టుపక్కల ఎవరూ లేకపోవడంతో.. అటువైపుగా వెళ్తున్న అదే ప్రాంతానికి చెందిన లవడ్డే సాయిలు (60) బాలికపై లైంగికదాడికి యత్నించాడు. ఇది గమనించిన చిన్నారి తల్లి గట్టిగా అరవడంతో చుట్టుపక్కల వారు వచ్చి.. వృద్ధుడికి దేహశుద్ధి చేశారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో జోగిపేట ఎస్సై సామ్యా నాయక్ ఘటనా స్థలానికి చేరుకుని వృద్ధుడిని పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లారు. ఈ మేరకు విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నిరుపేదలకు అండగా ప్రభుత్వం



నవతెలంగాణ-జహీరాబాద్

నిరుపేదలకు ఎల్లవేళలా కేసీఆర్ ప్రభుత్వం అండగా ఉంటున్నదని ఎమ్మెల్యే మాణిక్యరావు అన్నారు. మొగుడంపల్లి మండలం, ఇప్పేపల్లి గ్రామానికి చెందిన గొల్ల రాములుకి సీఎం సహాయ నిధి కింద రూ.29,000 మంజూ రయ్యాయి. ఇందుకు సంబంధించిన చెక్కును సర్పంచ్ బంగారి సురేష్‌తో కలిసి క్యాంపు కార్యాలయంలో లబ్దిదారుడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ మెంబర్ బంటు రామకృష్ణ, తుంకుంట సర్పంచ్ రాజు నాయకులు మిథున్ రాజ్, ఇజ్రాయేల్ బాబీ తదితరులు పాల్గొన్నారు.

మన బిన్ సంస్థతో కులమతాలకతీతంగా సేవ

నవతెలంగాణ-సదాశివపేట



ప్రముఖ న్యాయవాది, మన్ బిన్ సంస్థ ఫౌండేషన్ ద్వారా కులమతాలకతీతంగా సేవలు చేయడమే తన లక్ష్యమని కౌన్సిలర్ ఇలియాజ్ షరీఫ్ అన్నారు. శుక్రవారం రాత్రి శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల యొక్క విగ్రహాలను పురవీధుల గుండా ఊరేగించారు. ఈ సందర్భంగా మన్ బీన్ సంస్థ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ వద్ద 500 వాటర్ బాటిల్స్, 1000 టాటా గ్లూకోస్ బాటిళ్లను పంపిణీ చేశారు. కులమతాల అతీతంగా సేవ చేయడం తమ సంస్థ యొక్క లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మన్‌బీన్ సంస్థ కార్య నిర్వాహకులు మునిపల్లి రమేష్, మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

కుమారుడి పుట్టినరోజున పరీక్షా సామగ్రి పంపిణీ



నవతెలంగాణ-మునిపల్లి

తాటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న రమేష్ నాయక్ తన కుమారుడు తన్విష్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు పరీక్ష అట్టలు మరియు ఇతర రాత సామాగ్రిని శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పులిమామిడి రాజు చేయూత

నవతెలంగాణ-సదాశివపేట



బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు ఆదేశాల మేరకు శనివారం మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పీఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లా డుతూ.. పులిమామిడి రాజు తీసుకున్న నిర్ణయం ఎంతో గొప్పదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో మేలు చేస్తాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందం, పిఎంఆర్ యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు



నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని శివన్న గూడెం గ్రామపంచాయతీలో పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్నా పట్టించుకునే నాథుడే కరువ య్యాడు. విద్యుత్ వృథా అవుతున్నా.. సంబ ంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహ రిస్తుండడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి.. విద్యుత్ వృథాను అరికట్టాలను కోరుతున్నారు. గ్రామాల్లో వీధిలైట్లకు ప్రత్యేక లైను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

59 జీ.వో కింద క్రమబద్ధీకరణకు రూ.6లక్షలు?

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం



బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని వినాయకనగర్‌కు చెందిన మనీలా 59 జీవో కింద క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేయగా.. అధికారులు సర్వే నిర్వహించి మార్కెట్ రేటు ప్రకారం ఆరు లక్షల రూపాయల కట్టాలని నోటీసు ఇచ్చారని, అసలే నిరుపేదలు రూ.6లక్షలు ఎలా చెల్లిస్తారని బీజేపీ సీనియర్ నేత కేజీఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ప్రశ్నించారు. ఇది అన్యాయమన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి పేదలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



నవతెలంగాణ-న్యాల్‌కల్

రేపటి(సోమవారం) నుంచి ప్రారంభంకానున్న పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన ట్లు మండల విద్యాధికారి మారుతి రాథోడ్ తెలిపారు. ఈ మేరకు మడంలంలోని న్యాల్‌కల్, హద్నూర్ , మెటల్‌కుంట పరీక్ష కేంద్రాలను శనివారం ఆయన పరిశీలించారు. తాగునీరు, సీసీ కెమెరాల ఏర్పాటు, విద్యార్థుల సౌకర్యాలపై ఆరా తీశారు. పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని.. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసుకో వాలన్నారు. ఆయన వెంట ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, భాస్కర్ తదితరులున్నారు.

ఆర్వో ప్లాంట్ పునరుద్ధరించండి



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని మంగంపేట గ్రామంలో గల ఆర్వో ప్లాంట్‌ను పునరుద్ధరించాలని బీజేపీ గ్రామాధ్యక్షుడు మచబోయిన శ్రీకాంత్ పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ప్లాంట్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని... ఆర్ఓ ప్లాంట్ పునరుద్ధరణతో సమస్య తీరుతుందన్నారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన ఘటన రాయికోడ్ మండల పరిధిలోని పాంపాడ్ గ్రామంలో జరిగింది. స్థానిక ఎస్సై ఏడుకొండలు తెలిపిన వివరాల ప్రకారం.. పాంపాడ్ గ్రామానికి చెందిన షేక్ మహబూబ్ మియా (36) వృత్తి రీత్యా చేపలు పడుతూ జీవిస్తున్నాడు. అయితే గతనెల 30వ తారీఖున మంజీరా నది బ్యాక్ వాటర్‌లో చేపలు పట్టడానికి వెళ్లి.. ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. కాగా శనివారం రోజున మృతదేహం నీటిపై తేలియాడింది. ఈ మేరకు మృతుని భార్య సహేద బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

వైభవంగా సీతారాముల ఉత్సవ విగ్రహాల శోభాయాత్ర



నవతెలంగాణ-సదాశివపేట

శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ రామ కళామందిరం నుంచి సీతారాముల ఉత్సవ విగ్రహాల శోభాయాత్రను వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైస్ చైర్మెన్ చింత గోపాల్ పాల్గొని శోభయాత్రను ప్రారంభించారు. డప్పు వాయిద్యాలు, మహిళాల దాండియా ఆటాపాటలు, యువకుల డిజే ఆటపాటలు, జై శ్రీరామ్ నినాదాల మధ్య పెద్ద ఎత్తున బాణా సంచ కాలుస్తూ శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ.. పట్టణంలో శ్రీరామ నవమి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో పాటు జరుపుకోవడం జరుగు తుందని.. ఆ సీతారామ కృపతో ప్రజలందరూ సల్లంగుండాలని వేడుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, పులిమామిడి రాజు, బీఆర్ఎస్ నాయకులు చింత సాయి కుమార్, మాజీ కౌన్సిలర్ సాతాను శ్రీశైలం, పట్టణ యూత్ ప్రెసిడెంట్ బిట్ల ప్రేమ్ కుమార్. కొత్త గొల్ల సోము. రమేష్ నాగభూషణం మహేష్ స్వామి ఆనంద్ రాజ్, తదితర ఆర్ఎస్ ఎస్, బజరంగ్ దళ్ ,విశ్వహిందూ పరిషత్, నాయకులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యానికి రక్షగా ఆరోగ్య మహిళా

నవతెలంగాణ-సంగారెడ్డి

మహిళల ఆరోగ్యం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకించి అమలు చేస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని జిల్లాలోని మహిళలందరూ వినియోగించుకునేలా ఆయా శాఖల అధికారులు ప్రణాళిక బద్ధమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. శనివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య, గ్రామీణాభివృద్ధి, మెప్మా, మహిళ శిశు సంక్షేమ శాఖల అధికారులతో ఆరోగ్య మహిళా కార్యక్రమం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేసిఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మహిళలను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం జిల్లాలో (4) ఆరోగ్య మహిళ కేంద్రాలను ఝరాసంగం, జిన్నారం, ఆర్సిపూర్, బిలాల్పూర్ లలో ఏర్పాటు చేసిందన్నారు. ఆరోగ్య మహిళా కేంద్రాలలో 8 విభాగాల్లో మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఆరోగ్య మహిళా కేంద్రాల గురించి విస్తృత



ప్రచారం చేసి మహిళలకు అవగాహన కల్పించి పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. అందుకు స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఏఎన్ ఎంలు ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్లు మహిళలకు ఆరోగ్య మహిళా కేంద్రాల గురించి అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ఆరోగ్య మహి ళపై ఎజెండా పెట్టుకోవాలని, స్వయం సహాయక సంఘాల మహిళలను ఆరోగ్య మహిళా కేంద్రాలకు తీసుకు వెళ్లే విధంగా షెడ్యూల్ చేయాలని, గ్రామీణాభివృద్ధి,మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులకు సూచించారు. ఆరోగ్య మహి ళల ఓపికి సంబంధించి రిజిస్టర్ నిర్వహించాలని, రిఫర్ చేసిన ప్రతి కేసుకు సంబంధించిన వివరాలను నమోదు చేయాలన్నారు. ప్రతి కేసును వైద్య శాఖకు సంబంధించిన పర్సన్ ఫాలప్ చేయాలని తెలిపారు.అన్ని రెఫెరల్ కేసులకు సంబంధించి కేస్ రిజిస్టర్ విధిగా నిర్వహించాలని మెడికల్ ఆఫీసర్లకు సూచించారు. బ్రెస్ట్ క్యాన్సర్, ఛాతిలో గడ్డలు తదితరాలను గుర్తించడానికి సంబంధించిన మామోగ్రామ్ టెస్ట్ కూడా సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందు బాటులో ఉందన్నారు.జిల్లాలోని మహిళలందరూ ఆరోగ్య మహిళా కేంద్రాలను వినియోగించుకునేలా చూడాలన్నారు. ఆ దిశగా ఏపీవోలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, మెడికల్ ఆఫీస ర్లు ప్రణాళికతో పనిచేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గాయత్రీ దేవి,డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, మెప్మా పిడి గీత, శిశు సంక్షేమ అధికారి పద్మావతి, డిప్యూటీ డి ఎంఅండ్ హెచ్ ఓ లు, ప్రోగ్రాం అధికారులు, నాలుగు ఆరోగ్య మహిళా కేంద్రాలకు సంబంధించిన ఐసిడిఎస్ సూపర్వైజర్లు, మెడికల్ ఆఫీసర్లు, స్టాఫ్ నర్స్ లు, ఫార్మసిస్టులు, ఏపిఓలు తదితరులు పాల్గొన్నారు.



పోషణ పక్షం చిరుధాన్యాలపై అవగాహన

నవతెలంగాణ-గుమ్మడిదల

మండల కేంద్రంలోని రైతు వేదికలో అంగన్వాడి టీచర్లు విద్యార్థుల తల్లిదండ్రులతో పోషణ పక్షం చిరుధాన్యాలపై శనివారం సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ.. చిరుధాన్యాల్లో విలువైన పోషక పదార్థాలు ఉంటాయని.. అవి పిల్లలకు ఎంతో ఉపయోగకరమన్నారు. పిల్లల ఎదుగుదలకు చిరుధాన్యాలు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, అగ్రికల్చర్ ఆఫీసర్ డి.శ్రీనివాసరావు, సర్పంచ్ చిమ్ముల నర్సింహా రెడ్డి, చెన్నం శెట్టి ఉదయ్ కుమార్, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ సాయి కృష్ణ, అంగన్వాడి సూపర్వైజర్ కవిత, అంగన్వాడి టీచర్లు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పోషణ పక్షం ఉత్సవాలు



నవతెలంగాణ-సంగారెడ్డి

స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ సంగారెడ్డి ఆధ్వర్యంలో ఇస్మాయిల్‌ఖాన్‌పేట్ సెక్టార్‌లో గల కులబ్‌గూర్ గ్రామపంచాయతీ రైతు వేదిక వద్ద ఎంపీపీ లావణ్య దుర్గేష్ యాదవ్ అధ్యక్షతన శనివారం పోషణ అభియాన్ పథకం కింద పోషణ పక్షం ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, ఎంపీడీవో ఆకుల రవీందర్ మాట్లాడుతూ.. గర్భిణీ మహిళలు చిన్న పిల్లలుకు అధిక పోషణ విలువలు గల ఆహార పదార్థాలు గురించి వివరిం చారు. 9 మాసాల గర్భిణీ, బాలింత, పుట్టిన ఐదు సంవత్సరాల లోపు పిల్లలు తప్పనిసరిగా అధిక పోషణ విలువల గల ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఆరోగ్య కార్యకర్తలు ఇచ్చు మందులు టీకాలు వ్యాక్సీన్లు ఐరన్ మాత్రలు సరిగా వాడుకోవాలన్నారు. గ్రామాల్లో పది మందికి గర్భిణీలకు శ్రీమంతాలు చేశారు. వెల్ బేబీ షో నిర్వహించి మొదటి నాలుగు స్థానాల్లో వచ్చిన పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపరైజర్ జయ పంచాయతీ, కార్యదర్శి బిక్షపతి, ఉపసర్పంచ్ అజయ్, ఏఎన్ఎం వెంకటలక్ష్మి, సెక్టర్‌లోని అంగన్వాడీ కేంద్రాల ఉపాధ్యాయురాలు, ఆయాలు హాజరయ్యారు.

దసరా సినిమాలో అంగన్వాడీ ఉద్యోగులకు అవమానం

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

దసరా సినిమాలో అంగన్వాడీ ఉద్యోగులు గుడ్లు దొంగతనం చేసే సన్నివేశాన్ని తక్షణమే తొలగించాలని.. సినిమా పరిశ్రమ సెన్సార్ బోర్డును తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు డిమాండ్ చేశారు. ఈ సన్నివేశానికి నిరసనగా శనివారం కంది మండలంలో నిరసన చేపట్టారు. అనంతరం సాయిలు మాట్లాడుతూ.. మార్చి 30న రిలీజైన దసరా సినిమాలో హీరోయిన్‌ను వెన్నెల అనే పాత్రలో అంగన్వాడీ టీచర్‌గా చూయించారన్నారు. అయితే ఓ సాయంత్రం సమయంలో అంగన్వాడీ టీచర్ సెంటర్ తాళం తీసి, కొంగులో కోడిగుడ్లు దొంగతనంగా తీసుకెళ్తున్నట్టు డైరెక్టర్ చిత్రీకరించారన్నారు. ఇది అత్యంత దుర్మార్గమని.. చిరుద్యోగులను అవమానిం చడం తప్ప మరొకటి కాదన్నారు. ఐసిడిఎస్‌లో అంగన్వాడీ ఉద్యోగులు గత 45 సంవత్సరాల నుండి పనిచేస్తున్నా. అతి తక్కువ వేతనాలతో సేవలు అందిస్తున్నారన్నారు. సుప్రీం కోర్టు, కాగ్ నివేదిక, 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ తదితర జాతీయ, అంతర్జాతీయ సంస్థలు అంగన్వాడీ ఉద్యోగుల సేవలను మెచ్చుకున్నాయన్నారు. 2017 నుండి టీఏడీఏలు



తదితర బిల్స్ చెల్లించడం లేనప్పటికీ.. వారు సేవలు చేసున్నారని.. అలాంటి వారిని కించపరిచేలా సన్నివేశాలు తీయడం బాధాకరమన్నారు. ఈ అంశాలను ఏమి పరిశీలించకుండా అంగన్వాడీ ఉద్యోగులు గుడ్లు దొంగ తనం చేసే టీచర్లుగా చిత్రీకరించడం అత్యంత దుర్మార్గ మన్నారు. ఈ సన్నివేశాన్ని సినీ చిత్ర పరిశ్రమ సెన్సార్ బోర్డు తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ఆలస్యం చేస్తే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు జమున, శోభ రాణి, వజ్రమాల, సునీత, అనిత, భాగ్య, కృష్ణ వేణి,శోభ, కవిత, చంద్రమణి, రజియా, విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు కల్పించడం అభినందనీయం



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం అభినందనీయమని జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి అన్నారు. ఆరో వార్డు కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన టేస్టీ టౌన్ డ్రైవ్ - ఇన్ నూతన ఫుడ్ కోర్టును శుక్రవారం రాత్రి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారం భించారు. అనంతరం మాట్లాడుతూ.. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా వారికి తనకు చేతనైనంత ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న గుండ్ల సుజాత మహేందర్‌రెడ్డిని మనస్ఫూర్తిగా అభినందించారు. బీఆర్ఎస్ సీనియర్ నేత గుండ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తను నమ్ముకున్న అభిమానులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ వారికి అందుబాటులో ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీపీ కొలన్ రవీందర్ రెడ్డి,కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, నాగిరెడ్డిగూడెం సర్పంచ్ హనుమంత్ రెడ్డి, కౌన్సిలర్లు వేణుపాల్ రెడ్డి, బాచుపల్లి జైపాల్ రెడ్డి, శైలజ, సతీష్, బీరప్ప, బషీర్, పరుశురాం, కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-జోగిపేట

ఏప్రిల్ 14న హైదరాబాదులో జరిగే బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని దళిత సంఘాల నాయకులు మొగులయ్య పిలుపునిచ్చారు. మహనీ యుల జయంతి ఉత్సవాల సందర్భంగా శనివారం అందోల్ ఎంపీడీఓ కార్యాలయంలో దళిత నాయకులు సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ 14న హైదరా బాద్‌లో దేశ చరిత్రలోనే ఎక్కడాలేని విధంగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించబోతున్నారన్నారు. కాబట్టి స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో అందోల్ నియోజకవర్గం నుండి దళితులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవ సమితి అందోల్ నియోజకవర్గ కన్వీనర్ డాకూరు గోపాల్, సర్పంచ్ లింగం, ఎంపీటీసీ



మమతారాజు, జంగం మహేష్, మహిళ నాయకులు కమలమ్మ, రాంసాన్‌పల్లి మొగులయ్య, విద్యార్థి నాయకుడు పండుగ భానుతేజ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జోగిపేటలో ఘనంగా జోగినాథ రథోత్సవ ఊరేగింపు



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలో అంగరంగ వైభవంగా శ్రీ జోగినాథ స్వామి రథోత్సవం ఊరేగింపు నిర్వహించారు. శుక్రవారం అర్ధరాత్రి 12 గంటలకు ప్రారంభమైన ఊరేగింపు ఉదయం 3 గంటల వరకు కొనసాగింది. స్థానిక గౌని చౌరస్తా నుంచి ప్రారంభమైన ర్యాలీ వేలాదిమంది భక్త జన సంద్రోహం మధ్యన సాగింది. ఈ ఉరేగింపులో అందోల్ నియోజకవర్గం లోని ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఊరేగిపు వద్ద పులిహోర పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. జోగిపేట సీఐ నాగరాజు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో రథోత్సవం కమిటీ అధ్యక్షులు డాకూరి శివ శంకర్, సభ్యులు శివ శేఖర్, రామగౌడ్, నాగభూషణం, వెంకటేశం, శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, చిట్టిబాబు, నాగరాజు, దుర్గేష్, చందర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు, పెన్నులు అందజేత



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

నారాయణఖేడ్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తనయులు యువ నాయకులు మహారెడ్డి రోషన్ రెడ్డి చేతుల మీదుగా 150 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు, పెన్నులను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పరీక్షల సమయంలో సమయ పాలన ముఖ్యమన్నారు. విద్యార్థి దశ మళ్ళీ తిరిగి రాదని.. కాబట్టి కష్టపడి చదవాలన్నారు. పట్టుదలతో తమ లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంసి వైస్ చైర్మెన్ విజయ్ బుజ్జి, మున్సిపల్ కౌన్సిలర్లు పుటాల కవిత విట్టల్,స్వప్న అభిషేక్ షేట్కార్, బీఆర్ఎస్ మున్సిపాల్టీ అధ్యక్షులు నగేష్ సేట్, సీతారాం తండా సర్పంచ్ రాజుతదితరులు పాల్గొన్నారు.

నాపైనే దాడి చేసి.. ఆపై తప్పుడు ఆరోపణలు

- కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

నవతెలంగాణ-పటాన్‌చెరు

శ్రీరామ నవమి రోజున తన మీద దాడి చేసి.. తిరిగి తనపైనే శ్రీ కోదండరామ ఆలయ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మెట్టు కుమార్ మాట్లాడుతూ.. ప్రతీ ఏటా పటాన్ చెరులోని రామాలయంలో కార్పొరేటర్‌గా ఉన్న వ్యక్తే ప్రధాన పూజలో పాల్గొనడం ఆనవాయితీగా వస్తున్నదని గుర్తు చేశారు. అందులో భాగంగానే గత రెండు సంవత్సరాలుగా తానే శ్రీ రామ నవమి రోజున ప్రధాన పూజలో పాల్గొంటునట్టు తెలిపారు. అలాగే ఈ సారి కూడా ప్రధాన పూజలో పాల్గొనగా అది గిట్టని మనోహర్ రెడ్డి తనపై దాడి చేశాడన్నారు. పెద్దలను, వేద పండితులకు ఎంతగానో తాను గౌరవమిస్తానని.. అలాంటిది వారిపై దురుసుగా ప్రవర్తించారని అనడం బాధాకరమన్నారు. తన ఇంటిపై రాళ్ళు రువ్వారు అనడం పచ్చి అబద్ధం అని, తనపై మనోహర్ రెడ్డి ఇంటివారే అనుచిత వ్యాఖ్యలు చేస్తూ దాడి చేశారన్నారు. దాడి చేసిన వారిపై కేసు పెట్టినందున, తప్పించుకునేందుకు ఇలాంటి దిగజారుడు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. ఈ సమావేశంలో పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్ పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, బి.నగేష్ యాదవ్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, ఐలేష్ యాదవ్, సందీప్ గోస్వామి, తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా క్రషర్ నిర్మాణ పనులు





నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

జిన్నారం మండలంలోని ఖాజీపల్లి గ్రామ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా క్రషర్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. 147, 148 సర్వే నంబర్ గల అసైన్డ్ భూములను రైతుల వద్ద నుంచి లీజుకు తీసుకొని.. నాలా కన్వర్షన్ లేకుండానే క్రషర్ ఏర్పాటు పనులు జోరుగా సాగిస్తున్నారు. గ్రామపంచాయతీ నుంచి అనుమతులు వచ్చాయంటూ.. సదరు యజమానులు యథేచ్ఛగా పనులు చేపడుతున్నారు. కాగా ఈ విషయమై శనివారం కాజిపల్లి ఎంపీటీసీ ఆకుల భార్గవ్, నాయకులు ఆంజనేయులు మాట్లాడుతూ.. ఎలాంటి అనుమతులు లేకుండా పద్మా మెటల్ శ్రీమన్నారాయణ క్రషర్ నిర్మాణ పనులు సాగిస్తున్నారన్నారు. క్రషర్ నిర్మాణానికి టీఎస్ ఐఐసి ద్వారా అనుమంతుల పొందాల్సి ఉండగా.. ఇక్కడ అనుమతులు పాటించకుండా క్రషర్ పనులు చేస్తున్నారన్నారు. ఈ విషయమై గతంలోనే తహసీల్దార్, జిల్లాఅధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ భూములపై నాలా కన్వర్షన్ లేకుండానే నిర్మాణ పనులు ఏ విధంగా కొనసాగిస్తారని ప్రశ్నించారు. వెంటనే ఈ క్రషర్ ఏర్పాటు పనులను నిలిపివేయాలని కోరారు. కాగా తన పొలాన్ని దౌర్జన్యంగా తీసుకొని పనులు కొనసాగిస్తునరాని ఆకుల నర్సింలు అనే రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. స్థానికుల ఫిర్యాదు మేరకు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ జయప్రకాశ్ నారాయణ క్రషర్ ఏర్పా టు స్థలాన్ని పరిశీంచారు. క్రషర్ ఏర్పాటుకు సంబంధించిన పత్రాలను సమర్పించాలని ఆదేశించారు.

సంగారెడ్డిలో మహిళా మోర్చా ప్రవాస్ కార్యక్రమం

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలో శనివారం నిర్వహించిన మహిళా మోర్చా ప్రవాస్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ కార్యవర్గ సభ్యురాలు బిందు సురేష్ పాల్గొన్నారు. పట్టణ అధ్యక్షురాలు కే.ఈశ్వరిరెడ్డి ఆధ్వర్యంలో పోతిరెడ్డిపల్లెలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. సంగారెడ్డి జిల్లా నూతన కార్యాలయాన్ని సందర్శించి.. అనంతరం కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. అలాగే సంగారెడ్డి పట్టణంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ అరుణ ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్‌లో మాత శిశు సంక్షేమంలో భాగంగా మాతృమూర్తులను పరామర్శించారు. సంగారెడ్డి పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు కె ఈశ్వరి రెడ్డి ఆధ్వర్యంలో బూత్ స్థాయి శివశక్తి కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ




కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి ఎల్ మహేందర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ అరుణ, సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి లలిత, జిల్లా ప్రధాన కార్యదర్శిలు సుజాత ,అనిత, సంగారెడ్డి పట్టణ మహిళా మోర్చా ఈశ్వరి రెడ్డి, మండల అధ్యక్షురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అధ్వానంగా రోడ్లు.. ప్రయాణికులకు పాట్లు



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

మండల కేంద్రమైన వట్‌పల్లి నుంచి అల్లాదుర్గం వైపు వెళ్లే రహదారిపై పెద్దపెద్ద గోతులు ఏర్పడి ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అల్లాదుర్గం ఐబి చౌరస్తా నుంచి వట్‌పల్లి, రాయికోడ్ వరకు పూర్తిగా రహదారి దెబ్బ తిని గుంతలు గుంతలుగా మారింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నది. అడుక్కో గుంత ఉండడంతో వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెటుకుని ప్రయాణాలు సాగిస్తున్నారు. శనివారం ఉదయం పిట్లం బిచ్కుంద డెగ్లూర్ నుంచి అధిక ఇసుక లోడులతో వస్తున్న లారీలు మేడికుంద శివారులోని రోడ్డుమీద ఏర్పడిన గోతిలో కూరుకుపోవడమే ఇందుకు నిదర్శనం. రెండు లారీలు గుంతల్లో దిగబడటంతో గంటల కొద్ది వాహనాలు నిలిచిపోయాయి. ప్రజలు ఇన్ని ఇబ్బందులు పడుతున్నప్పటికీ.. ఆర్అండ్‌బీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ప్రయాణీకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఈ రోడ్డు గుండా అల్లాదుర్గం నుంచి గంగ్వార్, బీదర్ చౌరస్తా వరకు జహీరాబాద్, నారాయణఖేడ్, మెదక్ పట్టణ ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారని.. ఈ రోడ్లతో నిత్యం వారు నరకం చూస్తున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి.. రోడ్డు బాగు చేయాలని కోరుతున్నారు.



ఇసుక డంపుతో ప్రభుత్వ ఆదాయానికి గండి



నవతెలంగాణ- నిజాంపేట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి ఏకైక లక్ష్యంగా పనిచేస్తున్నది. తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి కట్టడాల కైనా ఇసుక అవసరం. ఆన్లైన్ ద్వారా ఇసుకను బుక్ చేసుకొని ఇసుక తెప్పించుకోవాల్సిన అవసరం ఉన్నప్పటికీ, కొందరు మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలో ఇసుకను డంపింగ్ చేస్తూ అక్రమంగా అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణ వినబడుతున్నాయి. ఇసుకను విక్రయించాలంటే జిల్లా మైనింగ్ అధికారుల పర్మిషన్ తప్పకుండా తీసుకోవాలి. కానీ అవేమీ పట్టించుకోకుండా ఇష్టం వచ్చిన రీతిలో ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అమ్ముకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మైనింగ్ అధికారులు కానీ రెవెన్యూ అధికారులు కానీ ఇటు వైపు ఎవరూ కన్నెత్తి చూడడం లేదని గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రభుత్వానికి రావలసిన ఆదాయం రాకుండా కొందరు అక్రమార్కులు దొంగచాటు వ్యాపారాలు చేస్తున్నారని వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అక్రమ ఇసుక అమ్మకాలను అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు

ఇంటి స్థలాల క్రమబద్ధీకరణకు దరఖాస్తులు చేసుకోవాలి



నవతెలంగాణ-మెదక్ రూరల్

ఎలాంటి వివాదాలు లేని ప్రభుత్వ , అసైన్డ్ భూములలో అన్యాక్రాంతంగా ఇండ్లు కట్టుకొని ఉంటున్న పేదలు తమ ఇంటి స్థలాలను క్రమబద్ధీకరించుకునేందుకు ఈ నెల 30వ తేదిలోగా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. పభుత్వ ఉత్తర్వు 58 ప్రకారం 125 చదరపు గజాలలోపు ఇంటి స్థలాలను ఉచితంగా, ప్రభుత్వ ఉత్తర్వు నెంబరు 59 ప్రకారం 125 చదరపు గజాలపైన ఉన్న ఇంటి స్థలాలకు మార్కెట్ రేటు ప్రకారం ధర చెల్లించిన వారికి పట్టాలివ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అయితే లబ్దిదారుడు జూన్ 2, 2020 కంటే ముందు అట్టి స్థలంలో ఖచ్చితంగా ఇంటి నిర్మాణం గావించి ఉంటున్నట్లు విద్యుత్ లేదా ఇంటి పన్ను చెల్లిస్తున్న రసీదులు సమర్పించాల్సి ఉంటుందన్నారు. అర్హులైన వారు ఈ నెల 30 లోగా సమీపంలోని మీ సేవా కేంద్రాలలో యూజర్ చార్జీలు చెల్లించి ఇంటి క్రమబద్ధీకరణకై దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఏవేని సందేహాలు, వివరాలకు సంబంధిత తహసీదార్లను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

కల్యాణానికి ముస్తాబైన రేణుక ఎల్లమ్మ ఆలయం

సోమవారం నుంచి ప్రారంభం కానున్న ఉత్సవాలు



నవతెలంగాణ-కొల్చారం

గౌడ కులస్తుల అరాధ్య దైవం రేణుక ఎల్లమ్మ ఆలయం ఉత్సవాలకు ముస్తాబైంది. కొల్చారం మండలం ఎనగండ్ల గ్రామ శివారులోని రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నట్లు ఆలయ నిర్వాహకులు రెడ్డిపల్లి సాయిబాబా గౌడ్, కొమ్ముల శ్రీనివాస్ గౌడ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం కళ్యాణం, మంగళవారం బోనాల ఊరేగింపు, పోతురాజుల విన్యాసాలు ఉంటాయని తెలిపారు. అలాగే ఉత్సవాల ప్రారంభం నుంచి ముగింపు వరకు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాకిటి సునీత లక్ష్మారెడ్డిలు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కల్యాణ వేడుకలకు మండలంలోని పరిసర గ్రామాల ప్రజలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

కమ్యూనిటీ భవనాల ప్రొసీడింగ్ పత్రాల అందజేత



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండలపరిధిలోని చల్మేడ గ్రామానికి చెందిన బెస్త సంఘం,రజక సంఘాలకు శనివారం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో ఒక్కో సంఘానికి రూ.5 లక్షల ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని కులాల వారికి సముచిత స్థానం కల్పిస్తున్నారన్నారు. అనంతరం ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి దంపతులను ఇరు కుల సంఘాల సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ భాస్కర్ రావు, ఎంపీటీసీ బాల్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల మహేష్, పెద్ద బోయిన స్వామి, కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

క్రీడలతో దేహదారుఢ్యం, మానసిక ప్రశాంతత



నవతెలంగాణ-టేక్మాల్

క్రీడలు దేహదారుఢ్యానికి, మానసిక ప్రశాంతతకు తోడ్పడతాయని ఉపాధ్యాయ వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడి సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని సూరంపల్లి గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడల ప్రాధాన్యతను తెలుసుకొని వాటికి ప్రత్యేక స్థానాన్ని కల్పించిందన్నారు. గ్రామ గ్రామాన క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న క్రీడాకారులను ఎంపిక చేసుకొని జాతీయస్థాయిలో పతకాలు సాధించేలా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు గెలుపు ఓటములను సహజంగా తీసుకోవాలన్నారు.క్రీడలు మానసిక స్థితిగతితోపాటు మంచి క్రమశిక్షణ నేర్పుతుందన్నారు. జిల్లా స్థాయి పోటీలు ప్రారంభించడం ఫ్రెండ్స్ యూత్ చాలెంజ్‌గానే భావించాలన్నారు. వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండ జ్యోతి, రిటైర్డ్ ఎస్ఐ భాగయ్య, ఎల్లుపేట ఉప సర్పంచ్ మల్లేశం తదితరులు పాలన్గొన్నారు.

రమణీయంగా రథోత్సవం



నవతెలంగాణ-పెద్దశంకరంపేట

శ్రీరామ నవమి ఉత్సవాలను పురస్కరించుకొని పెద్దశంకరంపేటలో శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం వేకువ జాము వరకు శ్రీ సీతారాములు రథోత్సవం అంగరంగ వైభవంగా, రమణీయంగా నిర్వహించారు. రథం ముందు వేద బ్రాహ్మణులచే హెూమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారాముని, లక్ష్మణ విగ్రహాలను రథంపై ఉంచి పట్టణ పురవీధులగుండా రథాన్ని ఊరేగించారు. రథాన్ని కాషాయ జెండాలతో, రకరకాల పూలతో పాటు, మామిడి తోరణాలతో అందంగా అలంకరించాడు. యువకులు, పెద్దలు జైశ్రీరాం, జైజై శ్రీరాం అంటూ నినాదాలు చేస్తూ స్థానిక రామాలయం నుంచి పట్టణ పురవీధులగుండా భూనీపూత ఆలయ కమాన్ వరకు రథాన్ని ఊరేగించారు. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి మంగళ హారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా పాత గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో కళాబృందంచే సాంస్కృతిక కార్యక్రమాలు-హరికథలను ఏర్పాటు చేశారు.

రథ దాతకు సన్మానం

రూ. 10 లక్షలతో రామాలయంకు టీఆర్ఎస్ మండలాధ్యక్షులు ఆసూరి మురళీమంతులు, రథంను అందజేయడంతో ఆలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరి కనకరాజు, ఎంపీపీ జంగం శ్రీనివాస్‌లు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ అలుగుల సత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు సుభాష్ గౌడ్, యశ్వంత్, కందుకూరి రవీందర్, రాగంసిద్దు, శ్రీను, గంగారెడ్డి, ఆర్ఎస్ సంతోష్, గ్రామ పెద్దలు, ఆయా కులసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట్ మండల కేంద్రంలోని హైస్కూల్‌లో 3న జరిగే పదవ తరగతి పరీక్షల ఏర్పాట్లపై మండల స్పెషల్ ఆఫీసర్ కేశవనంద్ పరిశీలించి ఏర్పాట్లపై సంతృప్తిని వ్యక్తం చేశారు. మండలం నుంచి 7 పాఠశాలల నుంచి మొత్తం 170 మంది విద్యార్థులు పదవ తరగతి పరక్షలకు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి ఎంపిడివో రాజేందర్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి తరలిన ప్రజలు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మనోహరాబాద్ మండలంలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి మండలంలోని గ్రామాల నుంచి అత్యధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. కూచారం గ్రామ కమిటీ అధ్యక్షులు దాసరి నరేష్‌ముదిరాజ్, సర్పంచ్ జక్కిడి నరెందర్‌రెడ్డి, మాజీ మండల యువత అధ్యక్షులు వంగాల రమేష్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంగ్యానాయక్‌ల ఆద్వర్యంలో, కోనాయిపల్లి (పీటి) గ్రామం నుంచి రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్‌ల ఆద్వర్యంలో భారీ ఎత్తున ప్రజలు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి తరలివెల్లారు.

ఆత్మీయ సమ్మేళణంలో రసాబాస

- ఉద్యమకారులకు పార్టీలో విలువలేనేలేదు
- గొడవకు దిగిన పార్టీ ఉద్యమకారులు





నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధి కోసం ఉద్యమాలు చేశామని కానీ పార్టీలో తమకు ఎలాంటి విలువ ఇవ్వడం లేదని, తమకు కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా తమను అవమానిస్తున్నారని పార్టీ ఉద్యమకారులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో గొడవకు దిగారు. శనివారం మనోహరాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, నాయకులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని స్థానిక శుభం ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఇంచార్జ్ బొడకుంటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డిల సమక్షంలోనే పార్టీ వర్గాల మధ్య గొడవలకు దారితీశాయి. ఈ సందర్భంగా కార్యక్రమం ప్రారంభించే ముందే ఉమ్మడి మండలాల పార్టీ యువత మాజీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంగ్యానాయక్, నాయకులు నాగిరెడ్డిలు సభ వేదికపైకి వచ్చి తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. తాము పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ ఉంటూ ఎలాంటి పదవులు ఆశించకుండా పార్టీ కోసం పనిచేస్తున్నామన్నారు. ఉద్యమ సమయంలో ఇక్కడ ఉన్న పోలీసులే తమను అరెస్టులు చేసి జైలుకు తరలించారన్నారు. అప్పుడు పార్టీ కోసం కష్టపడి పనిచేశామన్నారు. ఆ నాడు పార్టీలో లేని వారు పార్టీలోకి ఇప్పుడు వచ్చిన నాయకులు తమకు కనీసం విలువ ఇవ్వకుండా, సమాచారం ఇవ్వకుండా తమను అవమాన పరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సభా వేదికపైకి రావడంతో ఒక్కసారిగా గొడవకు దారి తీసింది. మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వం ముదిరాజ్ పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న ఉద్యమకారులకు మధ్య పెద్ద ఎత్తున గొడవ జరిగి ఒకరికి ఒకరు తోసుకోవడంతో పాటు ఒకరిపై ఒకరు దాడులు చేసుకునే వరకు పరిస్థితి చేరుకుంది. దాంతో నాయకులు ఎలక్షన్‌రెడ్డి ఇరువురిని సముదాయించారు. దాంతో గొడవ సద్దుమణిగింది.

వివోఏల సమస్యలను పరిష్కరించాలి

- ఆర్డీవో, ఎంపీడీఓ కార్యాలయాల ఎదుట వివోఏల నిరవధిక సమ్మె











నవతెలంగాణ-నర్సాపూర్

వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ సెర్ప్ వీవోఏల యూనియన్ ఆధ్వర్యంలో శనివారం వివో ఏలు నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయం ముందు నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వివోఏ లకు ప్రస్తుతం రూ.18 వేల వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అంతేగాక ఆరోగ్య బీమా గుర్తింపు కార్డులు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. వేతనాలు ఖాతాలోనే జమ చేయాలని ఒకే రకమైన యూనిఫామ్ ఉండాలన్న తదితర డిమాండ్లు పరిష్కరించాలన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించేంతవరకు ఈ నిరవధిక సమ్మె కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా వారు ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సెల్ఫ్ వివోఏ యూనియన్ మండల అధ్యక్షుడు దశరథ, కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి పాండు ,లక్ష్మి, నాగరత్న, మంగ, మహేశ్వరి, పర్వతాలు, పూజ, బాలేష్, శివలక్ష్మి, పాల్గొన్నారు.

నవతెలంగాణ-టేక్మాల్

ప్రజలతో మమేకమై డ్వాక్రా సంఘాలను బలోపేతం చేయడం కోసం గ్రామ సంఘాల ప్రతిష్టకు నిరంతరం కృషి చేస్తున్నా తమ సమస్యలు పట్టించుకోరా అని ఐకెపి వీవోఏల సంఘం మండల అధ్యక్షులు సాయిలు అన్నారు. శనివారం టేక్మాల్ మండల అభివృద్ధి కార్యాలయం ఆవరణంలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడారు. ఏళ్ల తరబడి ప్రభుత్వం తమతో వెట్టి చేయించుకుంటుందన్నారు. కనీస వేతనానికి అర్హులం కామా అని ఆయన ప్రశ్నించారు. ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆరోగ్య బీమా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు వీడియోలు ప్రమాదంలో మరణిస్తే 10 లక్షల రూపాయలు చెల్లించాలన్నారు. సర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేర్చకుంటే నిరవధిక సమ్మెతో పాటు ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సురేష్, శంకర్ ఆయా గ్రామాల్లో బిఏఓ లు ఉన్నారు.

నవతెలంగాణ - నిజాంపేట

నిజాంపేట మండల వ్యాప్తంగా ఉన్నటువంటి గ్రామీణ అభివృద్ధి శాఖ సెర్ప్ లో పని చేస్తున్న వివోఏల సమస్యలను పరిష్కరించాలంటూ శనివారం నిజాంపేట మండల కేంద్రంలో నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వివోఏ అధ్యక్షురాలు లలిత మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా గ్రామీణాభివృద్ధి శాఖ(సెర్ప్) పరంగా పేదరిక నిర్మూలన కార్యక్రమాలు ఎన్నో చేపడుతూ మహిళలను ఆర్థికంగా సామాజికంగా ఆర్థిక అసమతాలను తొలగిస్తూ పని చేస్తున్న తమకు రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.3,900 వేతనం చెల్లించడంతో తమ కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. రోజురోజుకు నిత్యావసర ఖర్చులు దృష్టిలో ఉంచుకొని తమ డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న తమకు గుర్తింపు లేదని. వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ 18 వేల వేతనం బ్యాంక్ ఖాతాలో జమ చేయాలన్నా రు.అదేవిధంగా ఉద్యోగ ఐడి కార్డులను అందజేయాలని. ఆరోగ్య బీమా, మరణిస్తే పది లక్షల బీమా కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ వీవోఏల సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివోఏ కార్యదర్శి రేణుక, సెక్రటరీ సునీత, రామలక్ష్మి,నాగరాణి, మంగా, నందిని, సౌందర్యకవిత, లక్ష్మి, స్వప్న, రఫిత పాల్గొన్నారు

నవతెలంగాణ-పెద్దశంకరంపేట

తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ శనివారం పెద్దశంకరంపేట మండల సెర్ప్ విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్లు నిరవధిక సమ్మె చేపట్టారు. వేతనాలను రూ.18 వేలకు పెంచాలని, ఉద్యోగ భద్రత, బీమా సౌకర్యం కల్పించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తింపు కార్డులు అందించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో వీఓఏలు రాజేశ్వరి, స్వరూప, రమా, స్వప్న, సాయిలు, శంకర్, గుండయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

వివోఏల హక్కుల సాధనకై శనివారం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవనం కార్యాలయం ఆవరణంలో నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. అధ్యక్షులుగా చల్ల అశోక్, కార్యదర్శిగా వడ్ల రాజేశ్వరి, కోశాధికారిగా కాశబోయిన సృజన, ఉపాధ్యక్షులుగా వడ్ల సంతోష్ కుమార్, ఉప కార్యదర్శిగా సిద్దం జ్యోతిలను ఎన్నుకోవడం జరిగిందని సల్ల అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు వివోఏలకు ప్రస్తుతం ఇస్తున్న జీతం రూ 3900 నుంచి రూ.18 వేలకు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య బీమా, మరణిస్తే రూ.10 లక్షల బీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివోఏలను ఉద్యోగులుగా గుర్తించాలన్నారు అర్హతగల వారికి సీసీలుగా పదోన్నతులు కల్పించాలన్నారు.

కేసీఆర్ తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శం

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి
అధికారంలోకి రాబోయేది బీఆర్ఎస్ పార్టీయే
నియోజక వర్గ ఇంచార్జ్ బోడకుంటి వెంకటేశ్వర్లు



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్, ఎమ్మెల్సీ పార్టీ గజ్వేల్ నియోజక వర్గ ఇంచార్జ్ బోడకుంటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డి, మాజీ హౌజింగ్ బోర్డు చైర్మన్ మడుపు భూంరెడ్డిలు పేర్కొన్నారు. శనివారం మనోహరాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని స్థానిక శుభం ఫంక్షన్ హాలులో మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్‌ముదిరాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్థాయిలో రాష్ట్రంలో చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను తీసుకురావాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గజ్వేల్ నియోజక వర్గం నుంచే ముఖ్యమంత్రి కావడం ఇక్కడి ప్రజల అదృష్టమని రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు సైనికుల్లాగా పనిచేసి పార్టీ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఇతర రాష్ట్రాలలో కూడా ఇలాంటి నాయకుడు కావాలని ఎదురు చూస్తున్నారని తెలిపారు. గతంలో ఉన్న పార్టీలు ఎలాంటి రైతు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టలేదని ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చిన తరువాతే రైతులకు ఉచిత విద్యుత్, రైతు బంధు, రైతు భీమా లాంటి సంక్షేమ పథకాలను తీసుకువచ్చి ఆదుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథకాన్ని అందిస్తున్న ఘనత కేసీఆర్‌దేనన్నారు. వృద్దులకు, వితంతువులకు ఆసరా పెన్షన్‌లు ఇస్తూ ఆదుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డి, ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్‌ముదిరాజ్, ఎంపీటీసి పొట్టొల్ల లత వెంకట్‌గౌడ్, ర్యాకల కృష్ణాగౌడ్, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ యంజాల సుధాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్‌ముదిరాజ్, తూప్రాన్ మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్‌రెడ్డిలతో పాటు మండలంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు డాక్టర్ మల్లేశం



నవతెలంగాణ-సంగారెడ్డి

తిరుపతిలో నిర్వహించే అంతర్జాతీయ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు డాక్టర్ మల్లేశంకు ఆహ్వానం వచ్చింది. అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ (ఐఎస్ఓ) గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థ శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో ఈ నెల 9, 10 తేదీలతో తిరుపతి జిల్లా మహతి ఆడిటోరియంలో 48 గంటల పాటు నిర్వహించే అంతర్జాతీయ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలలో డాక్టర్ మల్లేశంను పాల్గొనాల్సిందిగా సంస్థ ప్రొగ్రాం కన్వీనర్, జాతీయ అధికార ప్రతినిధి గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, ప్రొగ్రాం ఆర్గనైజర్, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి పేరిట ఆహ్వానం అందించింది. బ్రహ్మోత్సవాల్లో పాల్గొనేందుకు డాక్టర్ మల్లేశం తన పేరును నమోదు చేసుకున్నారు. ఈ మేరకు ఆ సంస్థ నుంచి వేడుకల్లో పాల్గొనాల్సిందిగా కోరుతూ ఆహ్వానం పంపింది. కవులు, కళాకారుల ప్రోత్సాహం కోసం ప్రపంచ కవితోత్సవం-సాహిత్య సదస్సులు- కళాప్రదర్శనలు- పుస్తకావిష్కరణల వంటి సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పంట పోలాలను పరిశీలించిన వ్యవసాయాధికారి



నవతెలంగాణ-వెల్దుర్తి : యాసంగి కాలంలో వేసిన పంట పొలాలను శనివారం మండల కేంద్రంలో వ్యవసాయ అధికారి రాజశేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు సూచనలు సలహాలు చేశారు. వడ్ల దశకు చేరుతున్న క్రమంలో ఆశిస్తున్న చీడపురుగుల నివారణకు వాడాల్సిన మందుల పిచికారిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విస్తీర్ణ అధికారిని వందన, ఉత్తంకుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్



నవతెలంగాణ-మెదక్ డెస్క్ : చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో ఇటీవల మరణించిన తలారి నరేందర్ కుటుంబాన్ని సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ శనివారం పరామర్శించారు. నిరుపేద కుటుంబానికి 50 కేజీల బియ్యం, కొంత ఆర్థిక సహాయాన్ని నేరుగా అందజేశారు.

రాహుల్ గాంధీపై వేసిన అనర్హత వేటును ఎత్తివేయాలి









- **కాంగ్రెస్ నాయకుల డిమాండ్**

నవతెలంగాణ-నర్సాపూర్

కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ అదినేత పార్లమెంట్ సభ్యుడు రాహుల్ గాంధీపై వేసిన అనర్హత వేటును ఎత్తివేయాలని నర్సాపూర్ కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం నర్సాపూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభించినందున జీర్ణించుకోలేని బీజేపీ ప్రభుత్వం రాహుల్ గాంధీపై అనర్హత వేసిందన్నారు , బీజేపీ ప్రభుత్వంలో ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను నిర్వహిస్తు ప్రజల్లో విశ్వాసం కోల్పోతుందన్నారు. దేశానికి కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీపై పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు వెంటనే కేంద్ర ప్రభుత్వం రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని పునరుద్దరించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు

నవతెలంగాణ-కొల్చారం

రాహుల్ గాంధీపై పెట్టిన అనర్హత పిటిషన్ మోడీ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగుల గారి మల్లేష్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రం కొల్చారంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాహుల్ గాంధీ పైన వేసిన అనర్హత పిటిషన్‌ను మోడీ ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆదాని వేలకోట్ల కుంభకోణం చేశారని రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో ప్రశ్నించినందుకు కక్షపూరితంగా రాహుల్ గాంధీపై అనర్హత వేటువేశారని ఆరోపించారు. ప్రశ్నించే గొంతుకలపై బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కక్ష సాధింపు చర్యలు తగవని హెచ్చరించారు. రాహుల్ గాంధీని అనర్హునిగా ప్రకటించడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్, రాష్ట్ర ఓబీసీ సెల్ కార్యదర్శి తిరునగారి మురళీధర్, మండల ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, రంగంపేట పీఏసీఎస్ డైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి, యూత్ అధ్యక్షులు దర్జీ రాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కోప్పుల యేసు రాజు, మండల బీసీ సెల్ నాయకులు ఆగమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పక్కదోవ పట్టిస్తుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నరసింహారెడ్డి ఆరోపించారు శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ , ఫిషర్మేన్ అధ్యక్షుడు తలారి మల్లేష్ మండల సేవాదళ్ అధ్యక్షుడు మహేష్ రెడ్డి నంబూద్రి గుప్తలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా అబసుపాలు చేస్తూ విచ్ఛిన్నకర రాజకీయాలను తెరలేపిందన్నార.ు కాంగ్రెస్ యువ నాయకుడు రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం ఎంతవరకు సమయసమని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో జరిగిన జోడయాత్ర విజయవంతం కావడంతో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం గడగడలాడుతుందన్నారు. దేశంలో 70 శాతం ప్రజలపై భారం మోపుతూ రూ.10 లక్షల కోట్ల కార్పొరేట్లకు మాఫీ చేస్తుందన్నారు ప్రజల పక్షాన ప్రజాస్వామ్య పరిరక్షణకై కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ డైరెక్టర్ కృష్ణ గౌడ్ మైసయ్య కిష్టయ్య రాములు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

రాహుల్ గాంధీపై బీజేపీ ప్రభుత్వం నరేంద్ర మోడీ కక్షపూరితంగా అన్హరత వేటు వేయడం బాధాకరమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగం గౌడ్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యావత్ భారతదేశం రాహుల్ గాంధీ వైపే ఉందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రాహుల్ గాంధీపై వేసిన అనర్హత వేటు వెనక్కి తీసుకొని బేషరతూగా నరేంద్ర మోడీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూత్ అధ్యక్షులు వినోద్, సేవాదళ్ అధ్యక్షుడు ముత్యాల మధుసూదన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, జనగామ వెంకట్, గడ్డం మహేందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కాకి రాజయ్యతదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
ఆదివారం 02 ఏప్రిల్ 2023



పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

- 3 నుంచి పది పరీక్షలు
- మర్కుక్ ఎంఈవో ఉదయ భాస్కర్ రెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

ఏప్రిల్ 3 నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లను చేస్తున్నట్లు మర్కుక్ మండల విద్యాధికారి ఉదయ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ ఇప్పటికే విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేశామన్నారు. మండలంలోని చేబర్తి, దామరకుంట, మర్కుక్, పాములపర్తి, మర్కుక్ కస్తూర్బా బాలికల పాఠశాలకుగాను 230 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం మర్కుక్, పాములపర్తి పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పరీక్షల కేంద్రాలలో సీసీ కెమెరాలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు అసౌకర్యాలు కలగకుండా పూర్తి ఏర్పాట్లను చేశామన్నారు.

రాంపూర్‌లో సీతారాముల కల్యాణం



నవతెలంగాణ-నంగునూరు

అనాదిగా వస్తున్న ఆచార సంప్రదాయం ప్రకారం నంగునూరు మండలంలోని రాంపూర్ గ్రామంలో శనివారం సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. భద్రాచలం సీతరాముల పట్టాభిషేకం అనంతరం ఈ గ్రామంలో సీతారాముల కల్యాణం జరుపుతారు. ప్రత్యేక పూజలు అనంతరం సీతారాముల కల్యాణం గ్రామస్తుల సమక్షంలో నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆనగోని లక్ష్మి, నాయకులు పర్ష రాములు గౌడ్, కిష్టారెడ్డి, శ్రావణ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ నిరు పేదలకు వరం

- పీఏసీఎస్ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణారెడ్డి



నవతెలంగాణ-తొగుట

సీఎం రిలీఫ్ పండ్ నిరుపేదలకు వరం అని పీఏసీఎస్ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణ రెడ్డి అన్నా రు. శనివారం గుడికందుల గ్రామానికి చెందిన అంబిగల్ల కనకవ్వ శ్రీనివాస్‌లకు ఎంపీ కొత్త ప్రభా కర్ రెడ్డి సహకారంతో రూ.18 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సర్పంచ్ గంగని గళ్ళ మల్లయ్యతో కలిసి లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మంది పేద ప్రజలకు అపదలో సమయంలో ఆయువుగా నిలుస్తుందన్నారు. ప్రమాద సమయంలో ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా కొంత ఆర్థికంగా సహకారం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, భూపాల్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, రాజు, రాకేష్, బీఆర్ఎ స్ మండల యూత్ ఉపాధ్యక్షులు బైరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటును అడ్డుకోవడం తగదు



నవతెలంగాణ -గజ్వేల్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటును అడ్డుకోవడం తగదని దళిత సంఘాల నేతలు అన్నారు. గజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కార్యక్రమాన్ని దళితేతరులు అడ్డుకన్నారన్న సమాచారంతో శనివారం వివిధ దళిత సంఘాల నాయకులు గ్రామానికి చేరుకొని సర్పంచ్ తదితరులతో చర్చించి గ్రామ పంచాయతీ నుంచి ప్రధాన రహదారి వరకు నిరసన వ్యక్తం చేశారు. గ్రామ దళితులు విగ్రహ నిర్మాణ కార్యక్రమం చేసిన చోటనే అంబేద్కర్ చిత్రపటం పెట్టి నివాళులు అర్పించారు. అనంతరం తిరిగి గద్దె నిర్మాణానికి గుంత తీసెందుకు ప్రయత్నం చేస్తుండగా గ్రామ సర్పంచ్ బంధువు విష్ణువర్ధన్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేయగా కొద్దిసేపు వివాదం చెలరేగిందన్నారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని విగ్రహ ఎర్పాటు అడ్డుకోవడం అవివేకమన్నారు. గ్రామ ప్రవేశం వద్ద కాకుండా మాదిగ వాడలో పెట్టుకొవాలని కొంతమంది దళితేతరులు అంటు దళితులను దూషించిన వారిపై ఎస్సీ, ఎస్టి అట్రాసిటి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజలు శాంతి సహనాన్ని ప్రకటించాలని దళిత సంఘాల నాయకులు సూచించారు. దళితుల మధ్య చీలికలు వచ్చే విధంగా రాజకీయ నాయకుల కుట్రలను తిప్పికొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, సినియర్ దళిత నాయకులు మన్నె కృష్ణ, రిమ్మనగూడ కిష్టయ్య, అటుకూరి రాములు, సత్యనారయణ, మాచపూరం బాలనర్సయ్య, యంఆర్ పిఎస్ నాయకులు మైస రాములు,పొన్నాల కూమార్, మాల మహమహనాడు నాయకులు తుమ్మ శ్రీను, డిబిఎఫ్ నాయకులు దాసరి ఎగోగండ స్వామి, పులి కల్పన బ్యాగరి వేణు, కళ్ళెం ప్రకాశ్, ప్రశాంత్ తదితరలు పాల్గొన్నారు.

అభివృద్ధికై మంత్రిని కలిసిన నాయకులు

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలం పరిదిలోని ఆనంతసాగర్ గ్రామ పంచాయతీ సంబంధించిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలనీ కోరుతూ శనివారం మంత్రి హరీశ్‌రావును హైదరాబాద్‌లోని ఆయన నివాసం లో ఆత్మకమిటి చైర్మన్ రంగారెడ్డి,సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు రచర్ల నరేష్ తో కలిసి సర్పంచ్ లావణ్య మల్లేశం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారన్నారు.

మొక్కలను పరిశీలించిన గ్రామీణాభివృద్ధి శాఖాధికారులు



నవతెలంగాణ-మర్కుక్

గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ హేమలత ,హార్టికల్చర్ ప్రాజెక్టు మేనేజర్ శాంతిలు మండలంలోని ఇప్పలగూడెం, పాతూర్ గ్రామాల్లో ఉపాధిహామీ పథకం కింద కెనాల్ పక్కన నాటిన మొక్కలను శనివారం పరిశీలించారు. మొక్కలు అన్ని బ్రతికి ఉండడం, వర్క్‌ఫైల్స్ అండ్ నెమ్ బోర్డు సక్రమంగా ఉండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ అధికారులు కెనాల్ పక్కన భూములు ఎక్కడ వరకు ఉంటుందో గుర్తిస్తే మెక్కలను నాటి సంరక్షించే బాధ్యత తీసుకుంటామని ఇప్పగూడెం సర్పంచ్ చాడ ప్రసన్న సుధాకర్ రెడ్డి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీవో కౌసల్య దేవి,మర్కుక్ ఎంపీడీవో ప్రవీణ్,ఈజీఏస్ ఈసీ రాజు, జిల్లా ప్లాంటేషన్ మేనేజర్ మహేందర్ రెడ్డి, క్యూ సి సంతోష్, సిటిఏ యాదగిరి, కార్యదర్శులు రాజశేఖర్ రెడ్డి, సంగీత, టీఎలు నరేష్, సురేష్ ,ఎఫ్ఏ అశోక్,తదితరులున్నారు.

తల్లి జ్ఞాపకార్థం పరీక్షా సామాగ్రి పంపిణీ



నవతెలంగాణ-నంగునూరు

క్రియేటివ్ టీచర్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో నంగు నూరు మండలం మగ్దుం పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తాళ్ల లక్ష్మి జ్ఞాప కార్థం వారి కుమారుడు తాళ్ల శ్రీనివాస్ సహకారంతో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి కల్లేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని, పదవ తరగతి భవిష్యత్తులో ఉన్నత విద్యకు పునాది వంటిదన్నారు. క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లింగ శ్రీనివాస్ మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డురాదని, పేదవిద్యార్థులని ఆదుకోవడానికి దాతలు, సేవా సంస్థలు ఉన్నాయన్నారు. దాత తాళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మీరు కూడా భవిష్యత్తులో సహాయం చేసేస్థాయికి ఎదగాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేందర్ రెడ్డి క్రియేటివ్ సేవలను అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, ఎల్లం పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలో హెూమం



నవతెలంగాణ-మద్దూరు

మండల కేంద్రంలోని హనుమాన్ టెంపుల్ లో ఆలయ ప్రధాన పూజారి పానుగంటి తిరుపతయ్య ఆధ్వర్యంలో హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ స్వాములతో కలిసి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక హెూమం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ,120 గజాల స్థలం ఇవ్వాలి

- డబల్ బెడ్ రూమ్ సాధన కమిటీ కన్వీనర్ సందబొయిన ఎల్లయ్య



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో సమగ్రంగా సర్వే నిర్వహించి అర్హులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు ,120 గజాల స్థలం అందజేయాలని డబల్ బెడ్ రూమ్ సాధన కమిటీ కన్వీనర్ సందబొయిన ఎల్లయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం డబల్ బెడ్ రూమ్ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళికి వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో నిర్వహించిన సర్వే సమగ్రంగా చేయలేదని అనేకమంది పేదల పేర్లు లబ్దిదారుల జాబితాలో రాలేదని అనర్హుల పేర్లు జాబితాలో రావడం జరిగిందన్నారు. సమగ్రంగా సర్వే నిర్వహించి అర్హులందరికీ గుర్తించి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు 120 గజాల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కట్టిన 1250 ఇల్లు సరిపోవని పట్టణంలో 2500 మంది వరకు అర్హులు ఉన్నారని అన్నారు. గత 15 ,20 సంవత్సరాలుగా అద్దెలకు ఉంటూ కిరాయి కట్టుకుంటూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. గతంలో పట్టా సర్టిఫికెట్లు అందజేసిన వాటిని మొత్తం ప్రభుత్వం రద్దు చేసిందని ప్రస్తుతం ముఖ్యమంత్రి గతంలో రెండు దఫాలుగా సభలో 5000 మందికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తానని హామీ ఇవ్వడం జరిగిందని, కానీ 9 సంవత్సరాలు అయినా అమలుకు నోచుకోలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లతో పాటు మిగిలిన వారికి 120 గజాల స్థలం ఇవ్వాలని ప్రజలందరికీ న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి రంగారెడ్డి, లబ్దిదారులు నర్సింలు వెంకటేష్ సంపత్ కవిత పద్మ ఉమా లక్ష్మి యాదగిరి, శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్సీ దేశపతికి అభినందన సభ

- హాజరుకానున్న మంత్రి హరీశ్ రావు, జిల్లా ప్రజాప్రతినిధులు
- 22 సంఘాల ఆధ్వర్యంలో ఆహ్వాన సంఘం



నవతెలంగాణ-సిద్దిపేట

కవి, గాయకుడు దేశపతి శ్రీనివాస్ ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం సిద్దిపేట పట్టణంలోని పోలీస్ కన్వెన్షన్ హాల్‌లో అభినందన సభ ఏర్పాటు చేసినట్లు కార్యక్రమ ఆహ్వాన సంఘం అధ్యక్షుడు జి. పాపయ్య తెలిపారు. సిద్దిపేటకు చెందిన ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా, రచయితల, జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆహ్వాన సంఘం సభ్యులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంజీర రచయితల సంఘంతో 30 సంవత్సరాల అనుబంధం ఉండడంతో పాటు తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని ఎమ్మెల్సీగా ఎన్నికైనందున దేశపతి శ్రీనివాస్‌కు అభినందన సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అభినందన సభకు మంత్రి హరీశ్ రావుతో పాటు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణశర్మ, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, వొడితెల సతీష్ కుమార్, ఎమ్మెల్సీలు ఫారుఖ్ హుస్సేన్, యాదవరెడ్డి, రఘోత్తంరెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. సిద్దిపేట పట్టణంలోని పోలీస్ కన్వెన్షన్ హాల్లో సాయంత్రం 5 గంటలకు జరిగే అభినందన సభను విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు. అనంతరం ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అభినందన సభకు చెందిన ఆహ్వానపత్రికను పలువురు ప్రజాప్రతినిధులు, 22 సంఘాల ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు, సుడా డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జర్నలిస్ట్ సంఘం అధ్యక్షుడు కలకుంట్ల రంగాచారి, కవి అంజయ్య, ఉపాధ్యాయ సంఘాల నాయకులు లక్ష్మణ్, వెంకటరాజం, తిరుపతి రెడ్డి, రచయిత సంఘాల నాయకులు అశోక్, బాలయ్య ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తప్పు చేసినవారు చట్టం నుంచి తప్పించుకోలేరు

- నేరస్థుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష
- సంతోషించిన తల్లిదండ్రులు, ఏసీపీకి సన్మానం

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని తప్పు చేసిన వారు ఎంతటి వారైనా తప్పించుకోలేరని గజ్వేల్ ఏసిపి మడత రమేష్ అన్నారు. శనివారం వైసీపీని జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఓ బాధిత కుటుంబ సభ్యులు సన్మానించారు ఈ సందర్భంగా వారు ఏసీపీతో మాట్లాడుతూ సామాన్యుడికి సైతం న్యాయం జరిగే విధంగా గజ్వేల్ ఏసిపి ప్రత్యేక చర్యలు తీసుకోవడం సంతోషకరమన్నారు. చాలా చోట్ల ఎన్నో అరాచకాలు జరుగుతున్నాయని అందులో సామాన్యులు నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్యులు కాబట్టి ఏమి చేయలేరని అతి కిరాతకంగా ఇష్టం వచ్చినట్లు కొంతమంది కామాంధులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని ఏసీపీతో గోడు వెళ్ల పోసుకున్నారు. శుక్రవారం జగదేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తికి ఫోక్సో కేసులో నేరస్తునికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష పడడం సంతోషకరమన్నారు. తప్పు చేసిన వారు శిక్ష అనుభవించాలన్నదే తమ వాదన అన్నారు. ఇన్వెస్టిగేషన్ చేసిన పోలీస్ అధికారి నేరస్తులకి శిక్షపడేలా చేసినందుకు కృతజ్ఞతలు తెలిపి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ తప్పు చేసిన వారు చట్టం నుంచి ఎవ్వరు తప్పించుకోలేరని తెలిపారు. ప్రతి కేసులో పారదర్శకంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ చేయడంతో నేరస్థులకు శిక్షలు పడుతున్నాయని పేర్కొన్నారు. ఏదైనా సంఘటనగాని, నేరం కానీ జరగిన వెంటనే పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు ఇవ్వాలని సూచించారు.



రోడ్డులో ఇల్లు కోల్పోతున్న వారిని ఆదుకుంటాం

- మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి



నవతెలంగాణ- గజ్వేల్

ఇంద్ర పార్క్ కోట మైసమ్మ రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోతున్న వారిని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. శనివారం రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. కోట మైసమ్మ రోడ్డు విస్తరణకు సహకరిస్తున్న ప్రజలను మరువలేమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిల కృషితో అభివృద్ధిలో ముందుకు వెళుతున్నానని ఆయన చెప్పారు. పనులను త్వరగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. కోట మైసమ్మ రోడ్డుకు ఎంతో ప్రాముఖ్యత ఉందని గతంలోనే ముఖ్యమంత్రి తెలిపారని ఆయన పూర్తి చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ విస్తీర్ణం రోజురోజుకు పెరుగుతుందని దానికి అనుసంధానంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. కోట మైసమ్మ రోడ్డును త్వరగా పూర్తిచేసేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. ఇప్పటికే కొందరికి డబుల్ బెడ్ రూమ్ అందించామని మరి కొంతమందికి ఇచ్చేందుకు మంత్రి దృష్టికి తీసుకుపోతున్నట్లు చెప్పారు. అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ కోసం పేదలు ఇంకా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని ఈ విషయాన్ని మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకపోయి పరిష్కారం చేస్తానని ఆయన చెప్పారు. పేదలు ఆవేశానికి గురిగావద్దని అందరి ఆదుకుంటామన్నారు. మున్సిపల్ చైర్మన్ వెంట కమిషనర్ బాలకృష్ణ, స్థానిక కౌన్సిలర్ రహీముద్దీన్ ఉన్నారు.

ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న

- నంగునూరు జడ్పీటీసీ ఉమాదేవి



నవతెలంగాణ-నంగునూరు

ప్రార్థించే పెదవులకన్నా సాయం చేసే చేతులు గొప్పవని నంగునూరు జెడ్పీటీసీ తడిసిన ఉమాదేవి అన్నారు. శనివారం నంగునూరు మండలం బద్దిపడగ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు శృతి పూలే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ప్రముఖ న్యాయవాది ఉప్పర మల్లేశం ఆర్థిక సాయంతో ఆంగ్ల నిఘంటువులు, పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, స్కేళ్లు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చింతల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉమాదేవి మాట్లాడుతూ దాతలు అందించే సాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని, సామాజిక సేవా దృక్పథం అలవరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎడ్ల జ్యోత్స్న, న్యాయవాదులు సిద్ధమల్ల రాజేశ్, మర్యంటి శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్య



నవతెలంగాణ-వర్గల్

మద్యానికి బానిసై ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని వేలూరు గ్రామంలో జరిగింది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. చీమల శేఖర్ (30) భాగ్యకు కొన్ని సంవత్సరాల క్రితం వివాహం అయ్యింది. ఈ దంపతులకు ఇద్దరు సంతానం ఉన్నారు. శేఖర్ కొద్దీ రోజులుగా మద్యం సేవించి తన కుటుంబసభ్యులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అందుకే తన భార్య వారి పుట్టింటికి వారం రోజుల క్రితం వెళ్ళింది. శుక్రవారం రాత్రి శేఖర్ చెల్లెలు వివాహం విషయంలో తండ్రి కొడుకులు ఇద్దరు గొడవ పడ్డారు. అదే రాత్రి భోజనం ముగించుకొని వారి ఇంటి పై అంతస్తులో పడుకోవడానికి వెళ్ళాడు. ఉదయం శేఖర్ చెల్లెలు వెళ్లి తలుపు తట్టగా ఎంతసేపటికి తలుపు తీయకపోవడంతో అనుమానం వచ్చి తలుపులు పగలగొట్టారు. గదిలోకి వెళ్ళి చూస్తే శేఖర్ తాడుతో ఉరి వేసుకొని మరణించి ఉన్నాడు. తన కొడుకు తాగుడికి బానిసై జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి తండ్రి రమేష్ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు గౌరారం ఎస్ఐ సంపత్ కుమార్ అన్నారు.

ప్రకృతిని మించిన గురువు లేరు

- సర్పంచ్ ఏనుగుల దుర్గయ్య



నవతెలంగాణ-చేర్యాల

ప్రకృతిలోని ప్రతీదీ మనకు ఏదో ఒకటి బోధిస్తుందని ప్రకృతిని మించిన గురువు లేదని దానిని చూసే మన జీవనాధారం, సేవాగుణం అలవర్చుకోవాలని సర్పంచ్ ఏనుగుల దుర్గయ్య, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కెవిఎన్ రెడ్డి అన్నారు. చేర్యాల మండలం వేచరేణి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న మంగళగిరి రామచంద్రమూర్తి శిక్షణతో పదవ తరగతి విద్యార్థులు రాసిన బతుకమ్మ పూల పాటలు హరివిల్లు గీత సంకలనాన్ని శనివారం విద్యార్థుల చేత ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా పదవతరగతి విద్యార్థులకు వీడుకోలు పలుకుతూ వారి ప్రతిభను వెలికి తీసి వారికే అక్షర రూపంలో కానుకగ వారి చేతనే ఆవిష్కరింప చేయించిన ఉపాధ్యాయుడు మూర్తిని అభినందించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల కోసం ప్యాడ్లు,పెన్నులు, స్కేల్‌లను గ్రామస్తులు తౌట బాలరాజు, కాల్వ మహేష్,లక్ష్మీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ యాదగిరి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పరీక్షల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలి

- మండల విద్యాధికారి ప్రభుదాస్



నవతెలంగాణ-మెదక్ డెస్క్

శాంతియుత వాతావరణంలో పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని మిర్‌దొడ్డి మండల విద్యాధికారి ప్రభుదాస్ అన్నారు.మిర్‌దొడ్డి మండల వనరుల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మిడిదొడ్డి మండలంలో మిరుదొడ్డి (బాలుర) పరీక్షా కేంద్రంలో 166, మిరుదొడ్డి (బాలికల) పరీక్షా కేంద్రంలో 113, అల్వాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పరీక్షా కేంద్రంలో 82, భూంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 60 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్ష నిర్వహణలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా సన్నద్ధం కావాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా 144 సెక్షన్ ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల పరీక్ష నిర్వహణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం



నవతెలంగాణ-తొగుట

బాధిత కుటుంబానికి అండగా ఉంటామని బీజేపీ నాయకులు స్వామి రెడ్డి అన్నారు. శనివారం మం డలంలోని గోవర్ధనగిరి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పండకథ మురళి కుటుంబాన్ని బీజేపీ నాయకులతో కలిసి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు సహకారంతో బాధిత కుటుంబానికి ఒక క్వింటాలు బియ్యాన్ని అందజేశామని తెలిపారు. కుటుంబానికి బీజేపీ పార్టీ పక్షాన అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో నాయకులు బూత్ అధ్యక్షుడు గుల్ల రాజు, బిమరి నర్సింలు, నక్క నర్సింలు, నక్క గోపి, ఉప్పరి రాజు, నాంపల్లి, ఎయ్య సంతోష్, స్వామి, అశోక్ కైలాసం, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లను పరిశీలించిన డీఈవో



నవతెలంగాణ-సిద్దిపేట

సోమవారం నుంచి జరిగే పదో తరగతి పరీక్ష కేంద్రాల ఏర్పాట్లను డీఈఓ శ్రీనివాస్ రెడ్డి శనివారం పరిశీలించారు. పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న కేంద్రాలలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. పాఠశాల నిర్వాహకులకు సూచనలు, సలహాలను ఇచ్చారు.

దేవాలయానికి విరాళాలు అందజేత



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ మండలం దాచారం గ్రామంలో రేణుక ఎల్లమ్మ దేవాలయంకు విరాళం అందించినట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాదాటి జస్వంత్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో ప్రతి దేవాలయంలో ధూప దీప కార్యక్రమాన్ని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించి దేవాలయాల అభివృద్ధికి కృషి చేసినట్లు ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అస్గర్, మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, మాజీ ఎంపీపీ మల్లయ్య, నాయకులు దేవేందర్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రంగనాయకుల స్వామి వారి రథోత్సవం



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీ రంగనాయకుల స్వామి వారి రథోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. మండల కేంద్రంలోనీ పురవీధుల్లో స్వామివారికి ఊరేగింపుగా ఆలయ భక్త బృందం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు స్వామి వారికి మంగళ హారతులతో పూజలు నిర్వహించి కోరికలు కోరుకున్నారు. కొరికెలు తీర్చే కొంగు బంగారం అని మనస్ఫూర్తిగా స్వామిని దర్శించుకునే వారికి స్వామి వారి ఆశీర్వాదం ఎల్లపుడూ ఉంటాయని ఇక్కడి ప్రాంత వాసుల నమ్మకం. ప్రతీ సంవత్సరం శ్రీరామ నవమి రోజు స్వామి వారి కళ్యాణంతో మొదలుకుని మూడు రోజుల పాటు పూజలు కొనసాగుతాయని ఆలయ అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నే వారి కుటుంబం, గ్రామ నాయకులు, భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు నైతిక విలువలు అలవర్చుకోవాలని

- మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్



నవతెలంగాణ-మర్కుక్

విద్యార్థులు విద్యార్థి దశ నుండే నైతిక విలువలు అలవర్చుకోవాలని మర్కుక్ సర్పంచ్ అచ్చగారి భాస్కర్ అన్నారు. శనివారం మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు నైతిక విలువలు, ప్రవర్తన తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. తల్లిదండ్రుల శ్రమను వృధా చేయకుండా కష్టపడి చదవాలన్నారు. పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు , ఉపాధ్యాయులకు , పాఠశాలకు , మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్ద త్రాగునీరు, సుదుర ప్రాంతాల నుంచి వస్తున్న విద్యార్థులకు రవాణా సౌకర్యంలో ఇబ్బందులు కలకుండా తమ స్వంత ఖర్చులతో ఆటోలను ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు. విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తూ సర్పంచ్ భాస్కర్ ఫోటో ఉన్న కప్పు మెమోటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులున్నారు.

3 నుంచి పది పరీక్షలు, ఏర్పాట్లు పూర్తి



నవతెలంగాణ-నంగునూరు

ఈ నెల 3నుంచి జరిగే పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి తెలిపారు. నంగునూరు మండలంలో పదోతరగతి పరీక్షల కోసం మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ నెల 3 నుంచి 13 వరకు పరీక్షలు ఉంటాయని తెలిపారు. ప్రతిరోజు ఉదయం గం. 9:30 నుంచి 12:30 వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షా కేంద్రానికి అర్ధగంట ముందే విద్యార్థులు చేరుకోవాలని ఆదేశించారు. నంగునూరు మండలంలో పది పాఠశాలల నుంచి ఈ విద్యా సంవత్సరానికి 387 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని చెప్పారు. రాజగోపాల్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 166, నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 100, అక్కెనపల్లి మాడల్ స్కూల్ పరీక్షా కేంద్రంలో 121 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో ఫర్నిచర్, త్రాగునీరు, వసతి విద్యుత్, టాయిలెట్ల సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. పరీక్షలకు ముగ్గురు చీఫ్ సూపరింటెండెంట్, ముగ్గురు డిపార్ట్ మెంట్ ఆఫీసర్లను, 23 మంది ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందని తెలిపారు.

పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- ఎంఈఓ మొగుళ్ల నరసింహారెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

పదవ తరగతి పరీక్షల కోసం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ మొగుల నరసింహారెడ్డి శనివారం తెలిపారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని పెద్దమ్మగడ్డ బాలుర పాఠశాల, జెడ్పీ హెచ్ ఎస్ బాలికల ఉన్నత పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలతోపాటు మండల పరిధిలోని ముస్త్యాలలో గల మోడల్ స్కూల్ మొత్తం నాలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కేంద్రాలలో ఫర్నిచర్, ఫ్యాన్లు, మంచినీటి సౌకర్యం, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు హాల్ టికెట్స్ తీసుకోని వారు ఎవరైనా ఉంటే ఆన్లైన్ నుంచి డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

వేసవి తాపం నుంచి దాహం తీర్చుకొనేందుకు చలి వేంద్రం ప్రారంభించామని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నా రు. శనివారం తుక్కాపూర్ గ్రామంలో బర్రెంకల మల్లయ్య ఏర్పాటు చేసిన సీతారామాంజనేయ చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎండలో ప్రయాణం చేస్తున్న ప్రయాణికులకు దాహం తీర్చేందుకు చలివేంద్రం ప్రారం భించామన్నారు. తొగుట నుంచి సిద్దిపేటకు వెళ్తున్న వారికి చల్లటి తాగునీరు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు. రాబోయే రోజుల్లో మరింత ఎండ వేడిమి పెరుగుతుందని ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి,మైపాల్ రెడ్డి,విజయపాల్ రెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లింగాల కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పలయ్య, తుక్కా పూర్ గ్రామ అధ్యక్షులు చెరుకు బాల్ రెడ్డి,చిక్కు డు గోపాల్,పెద్దలు దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలంలో సింగాటం గ్రామానికి చెందిన తలరి యాదవ్వకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి, షాది ముభారక్ పథకం ద్వారా మంజూరైన 100116రూ చెక్కును బి.అర్.యస్ పార్టీ మండల అధ్యక్షుడు బెండే మధు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు తాటికొండ మధు సుధన్ రెడ్డి తో కలసి పంపిణి చేశారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపి ఎల్లవేళలా తెలంగాణ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని బిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు తొకల బుచ్చిరెడ్డి వార్డు సభ్యులు నరేశ్ గౌడ్, స్వామీ,.మల్లేశం, పార్టీ నాయకులు .కిష్టారెడ్డి, మల్లేశం, కుంట రాజు, ప్రభాకర్, నాగులు, మల్లేశం, ప్రహల్లద్ గౌడ్, సాగర్ గౌడ్, కిషన్, నరేష్ చారి, బాలరాజు గౌడ్ తదతరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ మాహనీయుల మాసం

- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



నవ తెలంగాణ-మెదక్ డెస్క్

ఏప్రిల్ పుల్ కాదని ఈ నెల అంతా మహనీయుల జయంతుల మాసమని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. మిరుదొడ్డి మండలం లింగుపల్లి గ్రామంలో శనివారం అంబేద్కర్ మహ విగ్రహ స్థాపన, తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి డాక్టర్ అంబేద్కర్ నామకరణ సందర్భంగా నిర్వహించే స్వాగత సభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రూపం అణగారిన వర్గాలకు ఒక ఆత్మగౌరవ ప్రతీక అన్నారు. ఈ నెల 4వ తేదిన హైదరాబాదు రవీంద్రభారతిలో జరిగే స్వాగత సభను జయప్రదం చేయాలన్నారు. ఏప్రిల్ నెలంతా మహనీయులైన జగ్జివన్ రామ్, అంబేద్కర్, మహత్మ జ్యోతి రావు పూలే, కొమురం భీమ్‌ల జయంతుల నెల అయినందున వాడవాడల జయంతులు జరిపి వారి స్ఫూర్తిని గ్రామ గ్రామాన ప్రచారం చేయాలన్నారు. దళిత బంధు పథకం రెండవ దశ ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్, బాలనర్సు, రవి, లింగం పాల్గొన్నారు

పుస్తే మట్టెల పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేట

గందె రజిత లక్ష్మయ్యల సహకారంతో నిరుపేద కుటుంబానికి చెందిన స్వప్న వివాహ సందర్భంగా పుస్తె మట్టెలు, చీర అందజేసినట్లు వాసవి క్లబ్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తొడుపు నూరి కృష్ణవేణి, అరవపల్లి హరికిరణ్, కార్యదర్శి చకిలం రవి , కోశాధికారి తిమిశెట్టి విజయలక్ష్మి, పి ఆర్ ఓ అయిత శంకర్, మాంకాళ సంతోష్ , మాంకాళ సుప్రియ, గందె శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వం

- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

మహిళలకు తెలంగాణ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి పేరుతో కానుకలు అందిస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గజ్వేల్ మండలంలోని అహ్మదీపూర్ గ్రామానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి షాధి ముబారాక్ చెక్కులను లబ్దిదారులు మహమ్మద్ ముంతాజ్ చాడ సంతోష బాలకృష్ణా రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆడపిల్లల పెళ్లి చేయాలంటే పేదవాళ్లు అప్పులు చేసి తలకు మించిన భారంగా భావించి పెళ్లి చేసేవారన్నారు. .రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో ఆడబిడ్డలకు మేనమామగా మారి ఒక్క లక్ష 116 రూపాయలను పేద ప్రజలకు చెక్కుల రూపంలో నేరుగా ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. సీఎం కేసీఆర్ మార్గనిర్దేశకత్వంలో మంత్రి హరీశ్‌రావు చొరవతో నియోజకవర్గం అభివృద్ధి బాటలో పయనిస్తోందన్నారు. వివిధ సంక్షేమ పథకాలతో పేదలను అక్కున చేర్చుకుంటూనే ప్రజలకు కావల్సిన సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు సమస్యలకు శాశ్వత పరిష్కారం కేసీఆర్ సర్కార్ చూపిస్తుందన్నారు. ఇవి గాక మహిళల రక్షణ కోసం షీటీంలను ఏర్పాటు చేసిందన్నారు.గర్భిణీ స్త్రీల కోసం, పుట్టిన పిల్లలకోసం కేసీఆర్ కిట్ న్యూట్రిషన్ కిట్ అందచేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబందు మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ ఆనందం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ కో అప్షన్ అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామోద్దీన్, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్,బీఆర్ఎస్ నాయకులు వడ్ల నరేష్, సాకలి శ్రీనివాస్, నాంపల్లి,రాములు గౌడ్, కిష్టారెడ్డి, లచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, స్వామి ,నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలు ఆరోగ్యానికి మేలు



నవతెలంగాణ-మెదక్ డెస్క్

అక్కన్నపేట మండలం కట్కూరు గ్రామంలో శనివారం పోషకపక్షం కార్యక్రమం అంగన్వాడి సెంటర్లో సర్పంచ్ జిల్లెల్ల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీడీఓ జయమ్మ హాజరై మాట్లాడుతూ మార్చి 20 నుంచి ఏప్రిల్ 3 వరకు హుస్నాబాద్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న ప్రతి అంగన్వాడి కేంద్రంలో పోషకపక్షం ప్రోగ్రాములు నిర్వహిస్తున్నామన్నారు. గర్భిణీలు తప్పనిసరిగా అంగన్వాడిలో అందించే పోషకాహారం తినాలని తెలియజేశారు. దీనివల్ల పిల్లల ఎదుగుదల బాగుంటుందని అన్నారు. అలాగే ప్రతి ఒక్క మహిళ చిరుధాన్యాలు తినాలని ఇందులో ఎన్నో పోషక పదార్థాలు ఉంటాయని తెలియజేశారు. బాలికల్లో రక్తహీనత లోపాన్ని నివారిం చడానికి ఐరన్ ఎంతో ఉపయోగపడుతుందని కాబట్టి ఆకుకూరలు తినాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అశోక్ రెడ్డి, ఎంపీటీసీ సుధేష్ణ, కార్యదర్శి మోహన్, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ కిరణ్, సూపర్వైజర్ రేణుక, అంగన్వాడీ టీచర్లు అరుణ, రజిత, అనసూయ, రవళి, ఏఎన్ఎం రజిత, ఆశాలు ఆయాలు, తదితరులు, పాల్గొన్నారు. అలాగే మండలంలోని కేశవాపూర్ గ్రామ పరిధిలోని మంచినీళ్ల బండాలో సూపర్వైజర్ సుజాత ఆధ్వర్యంలో పోషకపక్షం కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజు చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని, దీని ద్వారా రక్తహీనతకు గురి కాకుండా ఉంటారని, ఆరోగ్యంగా జీవిస్తారని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ కవిత, ఎంపీటీసీ సుగుణ, అంగన్వాడీ టీచర్స్ లింగమ్మ, అరుంధతి ఏఎన్ఎం, ఆశా,కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

నేటి నుంచి డిగ్రీ తరగతులు

నవతెలంగాణ-సిద్దిపేట

డా. బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి డిగ్రీ ప్రథమ సంవత్సరం, ద్వితీయ సంవత్సరం, తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఆదివారం నుంచి తరగతులు ప్రారంభమవుతున్నాయని రీజినల్ కోఆర్డినేటర్ కె.భవాని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తరగతులు జరుగుతాయని తెలిపారు. అదేవిధంగా డిగ్రీ ఒకటవ, మూడవ సెమిస్టర్ 2022-23 విద్యా సంవత్సరానికిగాను సైన్స్ ప్రయోగ పరీక్షలు 3 నుంచి ప్రారంభం అవుతున్నాయన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రయోగ పరీక్షలు నిర్వహించబడునని తెలిపారు. విద్యార్థులు తమ కళాశాల గుర్తింపు కార్డు, హాల్ టికెట్ వెంట తెచ్చుకోవాలని సూచించారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయకుంటే ఉద్యమిస్తాం

- సిద్దిపేటలో ఏప్రిల్ 8న రెడ్ల ఆత్మీయ సమ్మేళనం.
- 2 వేల కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- ఐకేసి ప్రతినిధి జే.మల్లారెడ్డి



నవతెలంగాణ-కొమురవెల్లి

రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయకుంటే రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ప్రతినిధి జోర్రిగల మల్లారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అయినా పూర్‌లో పలు గ్రామాల రెడ్డి సంఘాల ప్రతినిధులతో కలిసి రెడ్ల ఆత్మీయ సమ్మేళనం వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రెడ్డి ఐకేసి రాష్ట్ర నాయకులు కాయిత రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2018 ఎన్నికల మేనిఫెస్టోలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని పొందుపరిచి విస్మరించిందని తెలిపారు. అందుకు నిరసనగా ఈ నెల 8వ తేదీన సిద్దిపేట జిల్లాలో పొన్నాల బైపాస్ వద్ద బైరి అంజయ్య గార్డెన్ లో రెడ్ల ఆత్మీయ సమ్మేళనం పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాలలో ఉన్న రెడ్డి కులస్తులు ప్రతి ఒక్కరు వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెండు వేల కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి రెడ్లకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రెడ్డి ఐకేసి ఆధ్వర్యంలో భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు, దండ్యాల లక్ష్మారెడ్డి, బొడిగం కృష్ణారెడ్డి, దండ్యాల దుర్గారెడ్డి, అక్కినపల్లి నరేందర్ రెడ్డి, ఆలేటి బాల్ రెడ్డి, బొంగు చంద్రశేఖర్ రెడ్డి, యాదవ రెడ్డి, బొంగు వెంకటరెడ్డి, వల్లపు రెడ్డి వెంకట్ రెడ్డి, చల్ల బాల్ రెడ్డి, నిమ్మ ప్రభాకర్ రెడ్డి, మల్లారెడ్డి, బాల్ రెడ్డి, కాయిత శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పాములపర్తి గ్రామ పంచాయతీకి అవార్డులు



నవతెలంగాణ-మర్కుక్

గ్రామపంచాయతి పాలక మండలి సమిష్టి కృషితోనే మండల, జిల్లా స్థాయిలో అవార్డులను దక్కించుకున్నామని పాములపర్తి సర్పంచ్ పాములపర్తి తిర్మల్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని పాములపర్తి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అవార్డులు వచ్చిన సందర్భంగా పాలక వర్గం సభ్యులను యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు అంక్షారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్ అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలస్తాయిలో పేదరిక రహిత, మెరుగైన జీవనోపాధి గల గ్రామపంచాయతీ, జిల్లా స్థాయిలో సామాజిక భద్రత గ్రామపంచాయతీ కింద అవార్డులు రావటం జరిగిందన్నారు. గ్రామాభివృద్దే లక్ష్యంగా ప్రజల సహకారంతో ముందుకు సాగుతున్నమన్నారు. గ్రామాభివృద్ధి కోసం వివిధ పనులు చేపట్టి నెలలు గడుస్తున్న బిల్లులు రావటం లేందన్నారు. ప్రతిపక్షంలో ఉంటూ బిల్లులు రాకున్న, ఆధికార పార్టీ నుంచి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా స్వంత డబ్బులు ఖర్చు చేసి గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేగల పద్మనర్సింలు, పంచాయతీ కార్యదర్శి స్వప్న, పాములపర్తి సుదర్శన్ వినాయక్, వార్డు సభ్యులు మీనా, నాయకులు మల్లేశం, నాగరాజు, లక్ష్మన్, స్వామి, ఆశోక్ తదితరులున్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో లబ్ధిదారులకు ఆర్థిక సహకారం



నవతెలంగాణ-తొగుట

సీఎం రిలీఫ్ పండ్ తో లబ్దిదారులకు ఆర్థిక సహకారం అందుతుందని ఎంపీటీసీ సూతరి లలిత రమేష్ అన్నారు. శనివారం మండల కేంద్రానికి జంగం చంద్రకళ రూ.60 వేలు, పాగాల నిర్మలకు రూ.60 వేలు, బక్కోళ్ల మంజుల రూ.39,500 సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రమాద వశాత్తు గాయాల కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొంది స్వంత డబ్బులు ఖర్చు పెట్టుకున్న వారికి సీఎం రిలీఫ్ పండ్ తో ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తుందని తెలిపారు. అలాంటి వారికి సీఎం సహాయ నిధితో లబ్ది చేకూరుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పిఏసీఎస్ వైస్ చైర్మన్ కురుమ యాదగిరి, చిలివేరి శ్రీనివాస్ గౌడ్, పబ్బతి మల్లా రెడ్డి,నరసింహా రెడ్డి, ధనంజయ, నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి, అభి, అరుణ్, గణేష్, ఆంజనేయులు, శ్రీకాంత్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

పదిలో మంచి ఫలితాలు సాధించాలి

నవతెలంగాణ-నంగునూరు



పట్టుదలతో చదివితే పదిలో మంచి ఫలితాలు సాధించవచ్చని రాజగోపాలపేట ఎస్సై ఎల్. రాజు గౌడ్ అన్నారు. శృతి ఫూలే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ప్రముఖ న్యాయవాది ఉప్పర మల్లేశం ఆర్థిక సాయంతో మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు శనివారం ఆంగ్ల నిఘంటువులు,పరీక్ష అట్టలు, స్కేళ్లు, పెన్నులు అందించారు. పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు తమకు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలను పొందాలని సూచించారు. దాతలు అందించే సాయంతో ఉన్నత చదువులు చదివి, జీవితంలో స్థిరపడి పదిమందికి సాయపడేలా ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై రంగారెడ్డి, న్యాయవాదులు సిద్ధమల్ల రాజేశ్, మార్కంటి శ్రీనివాస్, ఉపాధ్యాయులు దరిపల్లి ఎల్లం, సీహెచ్.రమేశ్, తడకని రాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవ తెలంగాణ -గజ్వేల్



ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంత్రి హరీష్ రావు సహకారంతో గజ్వేల్ మండలం కొల్గుర్ గ్రామానికి చెందిన కొలిచేల్మి నారగౌడ్ అనారోగ్యంతో బాధపడుతున్నందున రూ. 2 లక్షలను బీఆర్ఎస్ నాయకుడు గొడుగు స్వామి అందజేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల బిసిసెల్ అధ్యక్షులు పురం ఆంజనేయులు, గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రవల్లి నరేష్ గౌడ్,గ్రామ వార్డు మెంబెర్ దామగళ్ల ప్రభాకర్, గ్రామ టీఆర్ఎస్ సీనియర్ నాయకులు గణేష్, సురేందర్, కిషన్ పాల్గొన్నారు.

సాయి కృప విద్యాలయంలో స్వయం పరిపాలన



నవతెలంగాణ-మెదక్ డెస్క్

కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని సాయి కృప విద్యాలయంలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నిత్యం విద్యాభ్యాసన చేసే విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ వనజ ఆధ్వర్యంలో జరిగిన ఈ స్వయం పరిపాలనలో పాఠశాల ప్రిన్సిపల్‌గా అక్షయ, కలెక్టర్‌గా నిశాంత్, డీఈఓగా తరుణ్ తేజ, ఎంఈఓగా మణికాంత్‌లు వ్యవహరించారు. స్వయం పరిపాలన సందర్భంగా చక్కని విద్యా బోధన చేసిన కోమలి, ప్రణీత, అస్మిత, రిశ్వంత్, సౌధ లు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. స్వయం పరిపాలనలో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ వనజ, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించింది. బాగా కష్టపడి చదివి భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకుని తల్లిదండ్రులకు గ్రామానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.

టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి



నవతెలంగాణ-మర్కుక్

టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని చేబర్తి శివారులో శనివారం చోటు చేసుకుంది. మర్కుక్ ఎస్ఐ హరీష్ తెలిపిన వివరాల ప్రకారం జగదేపూర్ మండలంలోని తిగుల్ గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు బీడ కనకయ్య (45) శనివారం మధ్యాహ్నం తీగుల్ గ్రామం నుంచి మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలోని బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వెళ్తున్న క్రమంలో చేబర్తి గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న టిప్పర్ ఢీకొట్టడంతో తీవ్రగాయాలైయ్యాయి. దీంతో చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య పద్మ,ఇద్దరు కొడుకులు ఉన్నారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు మర్కుక్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు .

గోవులకు పండ్లు కూరగాయలు

నవతెలంగాణ-దౌల్తాబాద్



జిల్లా ఆర్యవైశ్య మహిళ విభాగం ఆధ్వర్యంలో దౌల్తాబాద్‌లోని గోశాలలో శనివారం గోవులకు పండ్లు కూరగాయలను తినిపించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి పబ్బ మాధవి ,మండల అధ్యక్షురాలు పసుపు నూరి పద్మ ,సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి శ్రీరామ అరుణ, జిల్లా రామాదేవి మురికి పద్మ ,మండల అధ్యక్షుడు పబ్బా అశోక్ ,దౌల్తాబాద్ పట్టణ అధ్యక్షుడు గంప రవి ,జిల్లా అంజయ్య ,గోశాల నిర్వాకుడు ఆది వేణుగోపాల్ గోపాల్ పాల్గొన్నారు.

సోషల్ మీడియా పోస్టులపై జాగ్రత్త..



సీపీ. ఎన్. శ్వేత

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

సోషల్ మీడియాలో పెట్టే పోస్టులపై జాగ్రత్తగా ఉండాలని విద్వేషపూరిత, అసభ్య పదజాలంతో పోస్టులు పెడితే చర్యలు తీసుకుంటామని సీపీ. ఎన్. శ్వేత అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ సోషల్ మీడియాలో పెట్టే పోస్టులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, అసభ్యకర పదజాలంతో పోస్టులు పెట్టటం, విద్వేషపూరితంగా సందేశాల్ని వ్యాప్తి చేయటం, ఫోటోల్ని మార్ఫింగ్ చేసే ఉదంతాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సోషల్ మీడియాలో అసత్యాల్ని వ్యాప్తి చేసే వారిపై కేసులను నమోదు చేయటంతో పాటు, వేగవంతంగా శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని, కొందరు వ్యక్తులు సోషల్ మీడియాలో ఏం చేసినా తమకేం కాదన్న ధీమాతో సోషల్ మీడియాలో విద్వేషపూరిత పోస్టులు పెడుతున్నారని అలాంటి వారిపైనా కేసులు నమోదు చేసి పోలీస్ శాఖలో ప్రస్తుతం ఉన్న సాంకేతికత ఆధారంగా పోస్టు పెట్టే వారిని పట్టుకోవడం చాలా తేలికని తెలిపారు.

టెన్త్ ఎగ్జామ్ సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలు

సిద్దిపేట జిల్లాలో టెన్త్ ఎగ్జామ్స్ జరిగే 84 సెంటర్ల వద్ద 144 సెక్షన్ ను అమలు పరుస్తున్నట్టు సీపీ. ఎన్. శ్వేత తెలిపారు. ఈనెల 03నుండి 13 వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్షలు జరిగే సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని, ఎగ్జామ్ సెంటర్స్ నుంచి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని, పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్టూడెంట్స్ పరీక్షా సమయానికే గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సీపీ సూచించారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలి

మనోహరాబాద్ తహసీల్దార్ బిక్షపతి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ మనోహరాబాద్



యాసంగి లేదా రబి సీజన్లో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడంలో రైతులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని మనోహరాబాద్ తహసీల్దార్ బిక్షపతి పేర్కొన్నారు. శనివారం మనోహరాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో యాసంగి లేదా రబీ సీజన్ వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై వ్యవసాయ శాఖ ఐకెపి శాఖల అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి లోటుపాట్లు జరగకుండా వారి ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. అధికారులకు గ్రామాలలో ఎంత మంది రైతులు వరి ధాన్యాన్ని పెట్టారు వారి భూములు అన్ని రకాలుగా ఆన్లైన్లో ఎంట్రీలో ఎలాంటి టెక్నికల్ సమస్యలు లేకుండా, వరి ధాన్యం యొక్క తుది విశ్లేషణ సర్టిపై చేయాలని తెలిపారు. తేమ శాతం చాలా జాగ్రత్తగా చూసుకోవాలని సెంటర్ ఇన్చార్జి నిర్వాకులు పుస్తక నిర్వహణలో ట్యాబ్ ఎంట్రీ వెంట వెంటనే చేయాలన్నారు. రైస్ మిల్లర్లు కూడా రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అందరం కలిసి సమన్వయంతో లోటుపాటు లేకుండా చేయాలని తెలిపారు. హార్వెస్టర్రు వరి కటింగ్‌లో దుమ్ము ధూళి లేకుండా సక్రమంగా వరి సరియైన ఎండిన తర్వాత ధాన్యాన్ని నాణ్యమైన పరిణామం గల వడ్లు వచ్చే విధంగా కటింగు చేయాలని హార్వెస్టర్‌లకు యజమానులకు సూచనలు ఆదేశాలు ఇచ్చారు. సెంటర్లు నాలుగు నియమిస్తున్నామని ప్యాక్స్ ద్వారా రెండు సెంటర్లు మొత్తం ఆరు సెంటరు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు కూడా సెంటర్ ఇన్చార్జిలకు తగిన సూచనలు పాటిస్తూ వారి ధాన్యాన్ని కొనుగోలు సెంటర్లోకి తీసుకురావాలన్నారు. కొనుగోలు సెంటర్లో అన్ని రకాలుగా రైతులకు మౌలిక సదుపాయాలు కచ్చితంగా కల్పించాలని, టెంటు త్రాగే నీరు కుర్చీలు టేబులు ప్రింటర్ మొదలగు వాటిని అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. రైతుల యొక్క చివరి గింజ వరకు కొనుగోలు చేపట్టాలని తహసీల్దార్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్. ఎంపీ ఓ లక్ష్మీ నరసయ్య, ఏఈఓ నరేందర్, సీసీలు కృష్ణవేణి, విజయలక్ష్మి, శోభ రాణి, ఫ్యాక్స్ సెంటర్లు ఇన్చార్జిలు హార్వెస్టర్ల యజమానులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల్లో అధిక పోషకాలు

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల పరిధిలోని తీగుల్ గ్రామంలో పోషణ వారోత్సవాలలో భాగంగా స్థానిక సర్పంచ్ కప్పర భానుప్రకాష్ రావు తీగుల్ సెక్టర్ సూపర్ వైజర్ రజిత ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమనికి గజ్వెల్ ప్రాజెక్టు అధికారి వెంకట రాజమ్మ, జిల్లా కో ఆర్డినేటర్ రాము, జిల్లా బ్లాక్ కో ఆర్డినేటర్ కిరణ్ పండే ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరుదన్యాల అవశ్యకత, చిరుధాన్యల వంటకాల తయారు చేయడం, చిరుధాన్యాల పౌష్టికహారం, చిరుదన్యాల వల్ల రోగ నియంత్రణ వంటివి బిపి, షుగర్ వంటివాటివి నియంత్రణలో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లలిత, అనసూయ, స్వాతి, రుక్మిణి కనకాలక్ష్మి, కలమ్మమమత, నాగలక్ష్మి, మాతృమూర్తులు, బాలింతలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గాగిల్లాపూర్‌లో పోషన్ అభియాన్ పోషక పక్షం కార్యక్రమం

నవ తెలంగాణ-మద్దూరు

మండలంలోని గాగిలాపూర్ గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ పోషకపక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత హాజరై గర్భిణీ స్త్రీలకు పోషణ అభియాన్ పోషక పక్షం చిరుధాన్యాలపై అవగాహన నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పోషకాహారాలు ఎక్కువగా తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అరుణ జ్యోతి చంద్రకళ వైద్య సిబ్బంది పాల్గొన్నారు

రోడ్డు పనులు ప్రారంభం

నవ తెలంగాణ-దౌల్తాబాద్

దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు చొరవతో సూరంపల్లి గ్రామం నుంచి తొగుట మండల పరిధిలోని వెంకట్రావుపేట వరకు డాంబర్ రోడ్డు పనులు మొదలుపెట్టడం జరిగిందని సూరంపల్లి గ్రామ ఉప సర్పంచ్ బొల్లం స్వామి అన్నారు. దశాబ్ద కాలంగా రోడ్డు ఇబ్బందులతో ప్రజలు అవస్థలను గుర్తించిన దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు రోడ్డును మంజూరు చేసినందుకు రెండు గ్రామాల పక్షాన కృతజ్ఞతలు తెలిరు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముత్యాల శ్రీనివాసు, బూత్ అధ్యక్షులు కెంబసరి మల్లేష్,కిసాన్ మోర్చ అధ్యక్షులు చిందం నర్సింలు,యూత్ అధ్యక్షులు బోల్లం నరేష్,తైల మల్లేశం,తైల కుమార్,అల్లిమల్లి శ్రీకాంత్,కడే వంశీ,కేసోల్ల కనకయ్య,చెన్నప్పగరి సత్యం,గట్ల స్వామి,మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

అంగన్వాడీలో పోషణ పక్షం ఉత్సవాలు

నవ తెలంగాణ - సిద్దిపేట

పట్టణంలోని 35వ వార్డులో గల అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం ఉత్సవాలు నిర్వహించినట్లు 35వ వార్డు కౌన్సిలర్ భూంపల్లి శ్రీలత శ్రీహరి తెలిపారు. ఈ సందర్భంగా పిల్లల బరువులు కొలవడం జరిగిందని, ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం పై అవగాహన కల్పించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యకమంలో అంగన్వాడి టీచర్లు, ఆయాలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం

నవ తెలంగాణ-మెదక్ డెస్క్

గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం అందించేందుకు గ్రామాల్లో అంగన్వాడి కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీపీ గజ్జల సాయిలు, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కర చారి, ఐసిడిఎస్ సిడిపిఓ చంద్రకళ లు అన్నారు. శనివారం మిరు దొడ్డి మండలం ఆల్వాల గ్రామం లో రైతు వేదిక లో పోషణ పై సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20మార్చి- 3ఏప్రిల్ వరకు దుబ్బాక ప్రాజెక్టు పరిధిలోని ప్రతి అంగన్వాడీ గ్రామ స్థాయిలో పోషణ పక్షం ప్రోగ్రాములు నిర్వహిస్తూ పోషకాహార విలువలతో కూడిన ఆహార పదార్థాలు, చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అంగన్వాడిలో అవగాహన కల్పిస్తూ, చిరుధాన్యాల ప్రాముఖ్యత ,సమతుల్యం ఆరోగ్యంగా ఉండడానికి చిరుధాన్యాలు ఎంతగానో ఉపయోగఎడతాయని అన్నారు. ఆధునిక ప్రపంచంలో ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరు మంచి ఆహారానికి దూరమవుతున్నారని, ప్రస్తుత జీవితంలో చిరుధాన్యాల అవసరాన్ని వివరించడంతోపాటు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని కోరారు .బాలికల్లో రక్తహీనత లోపాన్ని నివారించడానికి ఆకుకూరలు, ఐ రన్ చాలా ఉపయోగపడతాయని తెలిపారు. సరైన పోషణ- ఆరోగ్య తెలంగాణబిపోషణ లోపం ఏ ఊరిలో కనిపించకూడదనే నినాదంతో ప్రతిజ్ఞ చేశారు. ఉప సర్పంచ్ దిలీప్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు తుమ్మల బాలరాజు,మార్కెట్ కమిటి చైర్మెన్ సత్యనారాయణ ,గ్రామ వార్డు సభ్యులు రాజు,లక్ష్మి, లావణ్య , పోషన్ జిల్లా కో ఆర్డినేటర్ వెంకట ప్రసాద్ , అభియాన్ బ్లాక్ కో-ఆర్డినేటర్ శ్యాంసన్ , సెక్టార్ సూపర్ వైసర్ రేణుక హెల్త్ సూపర్‌వైజర్, మిర్‌దొడ్డి సెక్టార్ అందరు అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశాలు, లబ్దిదారులు గర్భిణీలు, బాలింతలు, పిల్లలు ,కిషోర బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

నవ తెలంగాణ - దౌల్తాబాద్

మండలంలోని పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని సంబంధించిన పరీక్షా కేంద్రాల అధికారులకు ఇన్విజిలేటర్లకు మండల విద్యాధికారి బండి నరసవ్వ సూచించారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల దౌల్తాబాద్ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల లింగరాజు పల్లి నందు రెండు సెంటర్లలో 456 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. కార్యక్రమంలో స్థానిక ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వెంకటలక్ష్మి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి పరీక్షా కేంద్రాలకు సంబంధించిన సిఎస్ డివోలు లక్ష్మయ్య రాములు చంద్రయ్య పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. సిఆర్పి రాజు

రాయపోల్‌లో..

నవ తెలంగాణ రాయపోల్

రాయపోల్ మండలంలో 10 వ తరగతి పరీక్షలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి నర్సవ్వ పేర్కొన్నారు. రాయపోల్ మండలంలోని పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని సంబంధిత పరీక్షా కేంద్రాల అధికారులకు, ఇన్విజిలేటర్లకు సూచించారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బేగంపేట్ లో 187 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్ నందు 213 మంది విద్యార్థులు 2 కేంద్రాలలో కలిపి 400 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.ఏప్రిల్ 3 సోమవారం నుండి పరీక్షలు ప్రారంభమవుతున్నాయి. కావున పరీక్ష కేంద్రాలను సందర్శించి తగు ఏర్పాట్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సిఎస్ డివోలు కరుణాకర్, సత్తయ్య, బసవరాజ్, కిష్టారెడ్డి పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

హాల్ టికెట్లు ఇవ్వని ప్రైవేటు స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

నవ తెలంగాణ-మెదక్ డెస్క్

పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు అందించని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రెడ్డమైన అరవింద్, దాసరి ప్రశాంత్ డిమాండ్ చేశారు శనివారం డీఈఓకు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 3వ తేది నుంచి పదవ తరగతి బోర్డు పరీక్షలు ప్రారంభం కానున్నాయన్నారు. మరి ఇంతవరకు విద్యార్థులకు హల్లటికెట్లు ఇవ్వలేదని అన్నారు. పరీక్షలకు సమయం కూడా లేనందున విద్యార్థులు, తల్లితండ్రులు ఆందోళనకు గురౌతున్నారని తెలియజేశారు. శ్రీచైతన్య, నారాయణ, రావుస్, ది మాస్టర్ మైండ్, ఎస్ఆర్ స్కూళ్లలో చదివే విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. హాల్‌టిక్కెట్లు ఇవ్వని స్కూల్ యాజమాన్యాలపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రతి ఎగ్జామ్ సెంటర్



దగ్గర మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్, అముదాల రంజిత్ జిల్లా సహాయ కార్యదర్శి కర్రోల్ల నవీన్ నాయకులు ఆంజనేయులు,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి ఆదర్శంగా కంటి వెలుగు

జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

నవ తెలంగాణ-మెదక్ డెస్క్

సిద్దిపేట జిల్లాలో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్రానికి ఆదర్శంగా నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. కంటిచూపు సమస్యలు లేని తెలంగాణ సమాజాన్ని రూపొందించాలనే రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆదేశాల మేరకు రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రత్యేక పర్యవేక్షణలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా నడుస్తుందన్నారు. ప్రత్యేక కంటి పరీక్షల శిబిరాలలో నాణ్యమైన వైద్య పరికరాలను వాడుతూ, సుశిక్షితులైన వైద్యాధికారులచే జిల్లాలోని ప్రజలకు నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను, అవసరమైన వారికి రీడింగ్ కళ్లద్దాలను, ప్రిస్క్రిప్టెడ్ కళ్లద్దాలను పంపిణీ చేయడం , అవసరమైన వారికి కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించడానికి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 499 గ్రామాలకు గాను 299 గ్రామాలలో, 115 మున్సిపల్ వార్డుల గాను 81 మున్సిపల్ వార్డులలో ప్రత్యేక కంటి వైద్య శిబిరాలను నిర్వహించి 3 లక్షల 12 వేల మంది ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. వారిలో



62 వేల 244 మందికి రీడింగ్ కళ్లద్దాలను, 32 వేల మందికి ప్రిస్క్రిప్టెడ్ కళ్లద్దాలను అందించి రాష్ట్రస్థాయిలో ఆదర్శంగా జిల్లా ముందు వరుసలో నిలుచింది. ప్రభుత్వం ఉచితంగా మున్సిపల్ వార్డులు, గ్రామాలలో నాణ్యతతో కూడిన కంటి పరీక్షలు నిర్వహిస్తున్నందున జిల్లా ప్రజలందరూ తప్పనిసరిగా కంటి వెలుగు శిబిరాలలో కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

ఐకేపీ కొనుగోలు కేంద్రం నిర్వహణపై విచారణ



స్పందన

నవతెలంగాణ-బెజ్జంకి

2023 మార్చి 22న 'నవతెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన కొనుగోలు కేంద్రంలో అక్రమాలు? అనే వార్తకు స్పందించి సీబీఓ జిల్లా తనిఖీ అధికారి ప్రసాద్ శనివారం మండల పరిధిలోని బేగంపేట గ్రామ పంచాయతీ కార్యలయంలో విచారణ చేపట్టారు. గత మూడు సీజన్ యందు ఐకేపీ అద్వర్యంలో నిర్వహించిన వరిదాన్యం కొనుగోలు రికార్డులను,సిబ్బంది పని దినాలు, వ్యయాలు, వంటి వాటిపై విచారణ చేపట్టామని నివేదికను జిల్లాధికారికి అందజేయనున్నట్టు సీబీఓ తెలిపారు.


విజరవంతమైన మెగా హెూమియో శిబిరం



నవతెలంగాణ-మెదక్ డెస్క్

మర్పడగ క్షేత్రంలో సిద్ధిపేట డిగ్రి కళాశాల ఎన్.ఎస్.ఎస్ .4మరియు7 విభాగాలు, ప్రభుత్వ హెూమియో కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం సంయుక్తంగా నిర్వహించిన వైద్య శిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది ఉదయం పది గంటలకు ప్రారంభమైన శిబిరంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన 362 మందికి వైద్య పరీక్షలు జరిపి హెూమియో మందులు అందజేశారు వైద్య కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పార్థసారథి నేతృత్వంలో 25 మంది వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించారు డాక్టర్ ప్రీతం డాక్టర్ సంగీతం డాక్టర్ గౌతమీప్రియ తదితరులు పరీక్షలు నిర్వహించగా అవసరమైన వారికి రక్త పరీక్షలు, బిపి,షుగర్ పరీక్షలు నిర్వహించారు.ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ ప్రసాద్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ పల్లవి రాణి చక్రవర్తి సర్పంచులు రజిత లత తదితరులు పాల్గొన్నారు అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు

రెడ్డి వర్గాలకు ప్రాధాన్యత కల్పించడం చారిత్రాత్మకం



నవతెలంగాణ-బెజ్జంకి

అంబేడ్కర్ జయంతోత్సవ కమిటీ చైర్మన్‌గా రెడ్డి సామాజిక వర్గాలకు ప్రాధాన్యత కల్పించడం చారిత్రాత్మకమని మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ అనందం వ్యక్తం చేశారు.శనివారం మండల కేంద్రలోని స్థానిక ఎండ్లబండి చౌరస్తా వద్ద ఐలేని శ్రీనివాస్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.తాత నానమ్మ జ్ఞాపకార్థం శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయాభివృద్ధికి సుమారు 30.గుం.భూమిని శ్రీనివాస్ రెడ్డి విరాళం అందజేయడం శుభపరిణామమని అభినందించారు. ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధికి తోచినంత తోడ్పాటును అందించాలని మోహన్ సూచించారు. మాజీ ఎఎంసీ చైర్మన్ పోచయ్య,రెడ్డి జేఏసీ నాయకులు చెన్నారెడ్డి,రొడ్డ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీకి భయపడి అనర్హత వేటు



నవతెలంగాణ-మెదక్ డెస్క్

రాహుల్ గాంధీ లోకసభ సభ్యత్వంపై వేసిన అనర్హత వేటును తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూజల హరికృష్ణ అన్నారు. శనివారం నారాయణరావుపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో రాహుల్ గాంధీ సస్పెన్షన్ ను ఖండిస్తూ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలను ఐక్యం చేయడానికి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను, దేశంలో జరుగుతున్న అవినీతిని ప్రజలకు తెలియజేయడానికి రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర చేపట్టగా, ఆ యాత్రకు వస్తున్న ఆదరణను ఓర్వలేకే కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కావాలనే పాత కేసులను తొవ్వి బయటకు తీసి, ఆయనపై అనర్హత వేటు వేశారని అన్నారు. అధికారంలోకి రాకముందు నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తానన్న మోదీ, అధికారంలోకి వచ్చాక ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టడం తప్ప ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. ఏప్రిల్ 30 వరకు దేశవ్యాప్తంగా తమ నిరసనలను వివిధ కార్యక్రమాల రూపంలో చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబేష్, శ్రీనివాస్, శివ కుమార్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

టిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి అండగా అనంతల ప్రశాంత్

నవ తెలంగాణ-మెదక్ డెస్క్

కొండపాక మండలం దమ్మక్కపల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ కార్యకర్త, భవన నిర్మాణ కార్మికుడు గుమ్మడిదల కిషన్ ఇటీవల కాలంలో ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకొని మరణించాడు. మృతుడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న భారత జాగృతి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు అనంతల ప్రశాంత్ కిషన్ కూతురు కళ్యాణి కి పోస్ట్ ఆఫీస్ లో సుకన్య సమృద్ధి యోజన పథకం కింద 50,000/-రూపాయల ఫిక్స్ డిపాజిట్ చేశారు. ఈ సందర్భంగా అనంతుల ప్రశాంత్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన కడుపులో పెట్టుకుని కాపాడుకుంటామని తెలిపారు.

పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్ల పరిశీలన

నవ తెలంగాణ-మెదక్ డెస్క్

ఈనెల 3వ తేదీ నుంచి ప్రారంభమయ్యే 10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడంలో భాగంగా ఉమ్మడి కొండపాక మండలంలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల ను జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు దుద్దెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పరీక్షలను విజయవంతంగా నిర్వహించడానికి చీఫ్ సూపరిడెంట్, డిపార్ట్మెంటల్ ఆపిసర్‌లు, ఇన్విజిలెటర్ లకు పలు సూచనలను అందించడం జరిగింది., కొండపాక బాలుర పాఠశాల, కొండపాక మోడల్ స్కూల్, కు కునూర్ పల్లి ఉన్నత పాఠశాల ల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం చేశారు.దుద్దెడలో 220మంది, కొండపాక బాలురలో 168మంది, తెలంగాణ మోడల్ స్కూల్ కొండపాక లో 186 మంది, కుకునూర్ పల్లి లో 141మంది ఉమ్మడి మండలం మొత్తంగా 715మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని ఎం ఈ ఓ . శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఎలాంటి ఇబ్బంది ఉన్న తన దృష్టికి తేవాలని,పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎం ఈ ఓ తెలిపారు.

ఎస్‌సి స్టడీ సర్కిల్ ఇన్చార్జిని తొలగించాలి

నవ తెలంగాణ-మెదక్ డెస్క్

ఎస్సి స్టడీ సర్కిల్ ఇన్చార్జిని తొలగించాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు శనివారం రోజున కలెక్టర్ కార్యాలయంలోని డిఆర్డిఓ ,డిసిఒ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎస్ సి స్టడీ సర్కిల్లో పోటీ పరీక్షలకు సంబంధించిన కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని ఎంట్రెన్స్ ద్వారా వంద మంది పిల్లలను తీసుకోవడం జరిగిందన్నారు అందులో సుమారుగా 30 మంది పిల్లలు రావడం లేదు. కానీ వారి ప్లేస్ లో వేరే పిల్లలు వస్తున్నారు కానీ అక్కడ ఉన్నటువంటి ఇన్చార్జి వాళ్ళ పేర్లను ఖాళీ అయిన వారు ప్లేస్ లో రిజిస్టర్‌లో చేర్చడంవలేదన్నారు. సిద్దిపేట జిల్లా నలుమూలల నుంచి విద్యార్థులు వస్తారు. ప్రభుత్వము పిల్లలందరికీ మధ్యాహ్న భోజనము పెట్టడం జరుగుతుంది కానీ రిజిస్టర్లో నమోదు కాని పిల్లలకు అన్నం పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయంపై అధికారులు స్పందించి ఇన్చార్జిగా ఉన్నటువంటి వ్యక్తిని తీసివేసి ఎస్సీ సామాజిక వర్గానికి చెందినటువంటి వ్యక్తికి ఇన్చార్జి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ప్రచార కార్యదర్శి మేడిపల్లి నరసింహ, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు మల్లిగారి యాదయ్య సిద్దిపేట జిల్లా అధ్యక్షులు, లింగంపల్లి శ్రీనివాస్ , సనవాల ప్రసాద్ , నర్సింగరావు, సంజీవులు తదితరులు పాల్గొన్నారులి

బట్టల దుకాణ సంఘం ఎన్నిక

నవతెలంగాణ-దౌల్తాబాద్

దౌల్తాబాద్ బట్టల సముదాయ సంఘం ఎన్నిక శనివారం జరిగింది. మండల గౌరవ అధ్యక్షుడిగా సంభారం నర్సింలు, అధ్యక్షుడిగా యాదగిరి, ఉపాధ్యక్షుడిగా గుడ్ల రాజ గౌడు, ప్రధాన కార్యదర్శిగా దంతుల కృష్ణ, కోశాధికారి సత్యం, ప్రచార కార్యదర్శిగా ప్రేమ్ దాస్, రవి, ప్రభాకర్ ,మహేష్, దినకర్, సురేష్ ,కర్ణాకర్ ,మల్లేశం, యాదగిరి ,శ్రీకాంత్, కృష్ణంరాజులను ఎన్నుకోవడం జరిగింది.

దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్ పిఎస్) సిద్దిపేట జిల్లా నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా రామగళ్ళ నరేష్, వేల్పుల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. శనివారం హుస్నాబాద్ లోని సిపిఐ కార్యాలయంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా రెండవ మహాసభలో రాష్ట్ర నాయకులు తాళ్ల పెల్లి లక్ష్మణ్ సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీలో 19 మంది కౌన్సిల్ సభ్యులుగా, 11 మంది కార్యవర్గ సభ్యులుగా 8 మంది ఆఫీస్ బేరర్లతో ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దళితులపై ఇంకా వివక్ష కొనసాగుతుందన్నారు. దళితులపై దాడులు విపరీతంగా పెరిగి పోతున్నాయని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దళితులను దళిత అభ్యున్నతిని విస్మరిస్తున్నాయని విమర్శించారు. దళితుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని తనపై నమ్మకంతో తనకు ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి తన ఎన్నికకు సహకరించినటువంటి సిపిఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి, సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్,నిర్మాణ బాధ్యులు గడిపే మల్లేష్,మిగతా ప్రజాసంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాటాలు

నవతెలంగాణ-సిద్దిపేట

విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఏ ఐ పి ఎస్ యూ అలుపెరుగని పోరాటాలు చేస్తుందని ఏ ఐ పి ఎస్ యూ రాష్ట్ర నాయకులు జోగారి రాజు అన్నారు. అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి సంఘం(ఏ ఐ పి ఎస్ యూ) 68 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిద్దిపేటలోని సంఘ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ పి ఎస్ యూ జిల్లా నాయకులు అప్పాల కృష్ణ, చేర్యాల సాయి కుమార్, శివ, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలు తినడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-చేర్యాల

చిరుధాన్యాలు తినడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని కౌన్సిలర్ ఆడెపు నరేందర్ అన్నారు. చేర్యాల పట్టణ పరిధిలోని ఐదవ వార్డు బీడీ కాలనీలోని అంగన్వాడీ సెంటర్‌లో శనివారం పోషణ పక్షంలో భాగంగా చిరు ధాన్యాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు, బాలింతలకు,ఎస్ హెచ్ జి సభ్యులకు, కిషోర బాలికలు చిరుదాన్యాలు సజ్జలు, రాగులు, జొన్నలు,పెసర్లు, ఉలువలు,విటన్నిటిని తిని ఆరోగ్యాంగా ఉండాలని తెలిపారు. పోషణ పక్షం మాసంలో భాగంగా గర్భిణీ నమోదు, అన్నప్రాసన,ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయురాలు కరిమాబేగం,ప్రైమరి స్కూల్ టీచర్ మోహినొద్దీన్, అంగన్వాడీ టీచర్ వి. భాగ్యలక్ష్మి, ఆయా బిపాషా,ఆశా వర్కర్ ఎస్. కవిత, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.